


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 24 మే 2025 13 పేజీలు


## నాణ్యత పాటించని హొటళ్లు

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

- పలు టిఫిన్ సెంటర్లు గృహావసరాల గ్యాస్ సిలిండర్ల వాడకం
- పత్తాలేని ఫుడ్ ఇన్స్పెక్టర్..
- పట్టించుకోని సంబంధిత అధికారులు





**సూర్య- సుల్తానాబాద్**

మంచి నూనెను మళ్ళీ మళ్ళీ మరిగిస్తూ నాణ్యత పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడతున్నారు సుల్తానాబాద్ పట్టణ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు పట్టణంలోని టిఫిన్ సెంటర్స్, పాస్ట్ ఫుడ్ కేంద్రాలలో గృహవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లు దర్శనమిస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ల వాడకంపై సంబధిత అధికారులు నిఘా పెట్టకపోవడం వల్లనే టిఫిన్ సెంటర్లు నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. ఎవరు చూస్తారులే..ఏం అడుగుతారులే అని ఒక నమ్మకమో గానీ హొటల్స్ టిఫిన్ సెంటర్స్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ వాళ్ళు ఇస్టారీతిగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. 2లో



## అనుమతి "గోరంత"...

# అక్రమ మట్టి రవాణా "కొండంత"

- చెరువులను చెరిపేస్తున్న మట్టి మాఫియా
- అధికారులకు పోలీసులకు మామూలు ఇచ్చాం మమ్మల్ని ఆపేదెవరు?
- రాత్రిపూట అక్రమ రవాణా?
- ఆరు వాహనాలకే అనుమతి 60 లారీలకు పైగా రవాణా?
- సాక్షాత్తు పోలీస్ స్టేషన్ ముందు నుండే అక్రమ రవాణా
- పట్టించుకోని ఇరిగేషన్ పోలీసు శాఖ అధికారులు?

**సూర్య రామడుగు**

గత పక్షం రోజుల నుండి రామడుగు మండలంలోని పలు గ్రామాలలో చెరువులలోని నల్ల మట్టిని మట్టి మాఫియా రాత్రి పగలు అనే తేడా లేకుండా వందల కొద్ది లారీలలో అక్రమంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ (మిగతా 2లో)



## వచ్చే దసరా, దీపావళి పండుగలు

# నూతన గృహంలో చేసుకోవాలి

**సూర్య గంభీరావుపేట**

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వవద్దు, ఎవరైనా డబ్బులు అడిగితే కలెక్టర్‌కి ఫోన్ చేయాలి
- 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి
- పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు
- గంభీరావుపేట మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్

2లో





## అంజన్న ఇక వెళ్ళొస్తాం...

# మళ్లీ ఏడాదికి తిరుగొస్తాం...

**సూర్య మల్యాల**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు ఆంజనేయస్వామి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ఈనెల 20న ప్రారంభమై 23తో ముగిసినప్పటికీ శుక్రవారం కూడా భక్తులు మాల స్వాములు దర్శనం చేసుకున్నారు. చివరి రోజు గురువారం అయినప్పటికీ లక్షలాది మంది భక్తులు అంజన్న స్వాములు పాదయాత్ర ద్వారా కొండగట్టుకు చేరుకుని అంజన్నను దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకుని మాల విరమణ (మిగతా 2లో)



## అత్యాధునిక వైద్యానికి

# కేరాఫ్ ప్రభుత్వాసుపత్రులు..

- ప్రైవేట్ కు దీటుగా అత్యుత్తమ వైద్య సేవలు అందించండి
- వైద్యాధికారులు పనితీరును మరింత మెరుగుపరుచుకోండి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



# నాణ్యత పాటించని హెూటళ్లు - ప్రజల ప్రాణాలతో చెలగాటం

**సూర్య- సుల్తానాబాద్**

వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధితో పాటు మండల పరిధిలో ఉన్న టిఫిన్ సెంటర్ లో రోజు ఇదే తంతు జరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా గృహవసరాలకు వాడే సిలిండర్లతో వంటకాలు చేస్తున్నారు. వంటకాలలో నాణ్యత పాటించడం లేదు. పలు టిఫిన్ సెంటర్లు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారులు గానీ ఫుడ్ ఇన్స్పెక్టర్ నిఘా వైఫల్యం వల్లనే హెూటళ్ల నిర్వాహకులు గుట్టు చప్పుడు కాకుండా ఈ తతంగం నడిపిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పలు హెూటళ్ళు,టిఫిన్ సెంటర్స్, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలలో ఇంత జరుగుతున్న గానీ నేటికి ఆహార భద్రత అధికారి మాత్రం తనిఖీ చేసిన దాఖలాలు లేకుండపోయింది. సందట్లో సడెమియా అన్నట్లుగా తనిఖీలు లేవు, ఎవరు అడగటం లేదు, పట్టించుకోవడం లేదనే సాకుతో ఇష్టారాజ్యంగా హెూటళ్లు నిర్వాహకులు తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు, మున్సిపల్ అధికారులు గానీ స్పందించి ఇలాంటి టిఫిన్ సెంటర్లు, హెూటల్లపై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# అనుమతి “"గోరంత”... అక్రమ మట్టిరవాణా” కొండంత “...

**(మొదటి పేజి తరువాయి)**

ఆదానికి గండి కొడుతూ గ్రామాల గుండా వెళు తున్నప్పుడు దుమ్ము దూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వైనంపై సూర్య ప్రత్యేక కథనం... వివరాలలోకి వెళితే రామడుగు మండలం గుండి షానగర్ చెరువుల నుండి 1500 క్యూబిక్ మీటర్ల అనుమతి తీసుకున్నారు. ఒక్కో చెరువులో వారం రోజులపాటు అనుమతి పేరుతో నల్ల మట్టిని వందల సంఖ్యల లారీలతో రాత్రి పగలు తేడా లేకుండ గత పక్షం రోజుల క్రితం అక్రమంగా మట్టి రవాణా చేశారు. ఒక్కో చెరువులో అనుమతి తీసుకున్న కాంట్రాక్టర్ నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకే ఇరిగేషన్ శాఖ అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలు పేర్కొన్న కేవలం 6 వాహనాల నెంబర్లకు మాత్రమే కలిగిన వాటిలో మట్టి రవాణా కొనసాగించాలి.. అధికారులు అనుమతి ఇచ్చింది గోరంత అయితే మట్టి మాఫియా దారులు మాత్రం కొండంత పని అక్రమ దారిలో పని చేసుకుని వెళ్లిపోతున్నారు. ఒక్కో లారీలు సుమారు 10 నుండి 15 క్యూబిక్ మీటర్ల మట్టి తీసుకువెళ్తారు. అంటే కేవలం ఆరు లారీలలో ప్రతి రోజుకు 90 క్యూబిక్ మీటర్ల మట్టి రవాణా వెళుతుంది.. కానీ ఇక్కడ జరిగేది మాత్రం ఇరిగేషన్ శాఖ ఇచ్చిన అధికారులను నిబంధనలు తుంగలో తొక్కి అనుమతి ఇచ్చిన వాహనాలలో కాకుండా అనుమతి లేని వాహనాలు వందల కొద్ది లారీలలో నల్ల మట్టిని అక్రమంగా రాత్రి పగలు అనే తేడా లేకుండా తరలిస్తూ లక్షల రూపాయలను మట్టి మాఫియా గడిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి చెల్లించే ఆదాయానికి గండిపడుతోంది.. ప్రస్తుతం మండలంలోని చిప్పకుర్తి చెరువు నుండి గత రెండు రోజుల నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా వందల కొద్ది లారీలలో నల్ల మట్టిని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు నుండే అక్రమంగా మట్టి రవాణా కొనసాగిస్తున్న పోలీసులు ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా మట్టి మాఫియాకు వత్తాసు పలుకుతున్నారు.. అక్రమంగా మట్టి తరలిస్తున్న సంబంధిత కాంట్రాక్టర్లను గ్రామస్తులు మాజీ ప్రజా ప్రతినిధులు రాత్రిపూట ఎందుకు తరలిస్తున్నారని నిలదీస్తే వారిని బెదిరిస్తున్నారని వాపోయారు.. ఇంత తతంగం జరుగుతున్న అటు ఇరిగేషన్ ఇటు పోలీసు రెవెన్యూశాఖ అధికారులు మామూలు తీసుకొని వదిలేస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. మరి ఇప్పటికైనా ఈ అక్రమ మట్టి రవాణాను జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మండల ప్రజలు కోరుతున్నారు.

# వచ్చే దసరా, దీపావళి పండుగలు నూతన గృహంలో చేసుకోవాలి

**సూర్య గంభీరావుపేట**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు 30 రోజులు లోగా ప్రారంభించీ వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. బుధవారం కలెక్టర్ గంభీ రావుపేట మండలం లో రెండో విడత క్రింద 507 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు దత్తసాయి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, గంభీరావుపేట మండలంలో రెండో విడత కింద 507 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

**- పైరవీలు అవసరం లేదు**

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయవలసిందిగా స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండల ంలో ఉన్న గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచా యతీ సెక్రెటరీ నుండి తాసిల్దారి గారికి సమాచారం అందిస్తే వారే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తారని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా విడుదల ఎంపిక చేస్తామని తెలిపారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కొమ్రి శెట్టి విజయ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రాజేందర్, తాహసిల్దార్ మారుతి రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి , బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పలువురు నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు మహిళా పోలీస్ స్టేషన్ లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించారు. వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగ తిన వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు. బాధితులకు భూమిక ద్వారా అందించే కౌన్సిలింగ్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న లోక్ అదాలత్ లో రాజీపడేందుకు వీలున్న కేసులను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ ప్రభుత్వాసుపత్రులు..

**- శుక్రవారం సభ రిపోర్టులు గ్రామపంచాయతీల వారీగా సేకరించండి...**

**- ప్రభుత్వ ఆసుపత్రిల్లో డెలివరీలపై ప్రత్యేక దృష్టి సారించండి..**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకునేలా వైద్యాధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. తద్వారా మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వాసుపత్రులపై గౌరవం పెంచాలని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్లు, వివిధ విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లతో వైద్యశాఖ పనితీరు.. మాతా శిశు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా పనితీరును అడిగి తెలుసుకున్నారు. అత్యుత్తమ వైద్య సేవలు.. డెలివరీల ప్రోత్సాహం.. అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు.. ప్రజలకు ఏ రకంగా వైద్య సేవలు అందిస్తే ఆదరణ లభిస్తుందో. అన్న అంశాలపై జిల్లా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యానికి నిలయాలు ప్రభుత్వ ఆస్పత్రులు అనీ, వాటిని ఇంటిని చూసుకున్నట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ పేర్కొన్నారు. ఆస్పత్రులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను అందుబాటు లోకి తీసుకొచ్చిందని, ప్రజలు ఈ సేవలను ఉపయోగించు కునేలా మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యాధికా రులు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న మందులను క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. రోగులు ఇబ్బందులు పడకుండా మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోగులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం గ్రామసభ కు సంబంధించి రిపోర్టులు గ్రామపంచాయతీలు వారిగా సేకరించాలని ఆదేశించారు. తద్వారా ఆయా గ్రామాల్లో వ్యాధులను తొలి దశలోనే గుర్తించే అవకాశం ఉంటుందని, ఆ మేరకు వ్యాధిగ్రస్తులకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు మంచి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు అత్యధికంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా యాంటీ వీనం.. డెంగీ.. మలేరియా నియంత్రణకు మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్లు, ఇతర వైద్యాధికారులు తరచూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయాలని, తద్వారా మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటరమణ, డిసిహెచ్ వీరారెడ్డి, డెమో రాజగోపాల్, ఇతర వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న ఇక వెళ్ళొస్తాం... మళ్లీ ఏడాదికి తిరుగొస్తాం...

**(మొదటి పేజి తరువాయి)**

చేసుకున్నారు. గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు గురువారం తో ముగిసిపోయాయి.. జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ నామస్మరణతో గత మూడు రోజుల నుండి కొండగట్టు గుట్ట అంత కాషాయం అయిపోయి మారు మోగిపోయింది.. ఎటు చూసినా కాషాయంతో అంజన్న స్వాములు భక్తులతో కొండగట్టు ఆలయం పరిసరాలు లక్షలాదిమంది భక్తులతో కిటకిటలాడింది.. కానీ శుక్రవారంతో భక్తులు అంజన్న స్వాములు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలతో మాల స్వాములు మాలవిరమణ చేసుకొని అంజన్న ఆలయంలో దర్శనం చేసుకున్నారు.. అంజన్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ముగియడంతో ఇక వెళ్ళొస్తాం అంజన్న.. మళ్లీ ఏడాదికి తిరిగి వస్తాం.. అంటూ మాల స్వాములు మొక్కలు చెల్లించుకుని వెళ్లారు.. గత నాలుగు రోజుల నుండి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్పీ అశోక్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి.

# పేదల స్వంత ఇంటి కళ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలి
- ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వవద్దు, ఎవరైనా డబ్బులు అడిగితే కలెక్టర్‌కి ఫోన్ చేయాలి
- 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి
- పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు
- వీర్నపల్లి మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి పేద ప్రజల స్వంత ఇంటి కళ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ వీర్నపల్లి మండలంలో రెండో విడత క్రింద 259 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు రైతు వేదికలో కేకే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ..వీర్నపల్లి మండలంలో రెండో విడత కింద 259 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో



జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయవలసిందిగా స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని, నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇసుక రీచ్‌లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ సెక్రెటరీ నుండి తాసిల్దార్ సమాచారం అందిస్తే వారే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తారని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా విడుదల ఎంపిక చేస్తామని తెలిపారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి రామదాసు, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో అబ్దుల్ వాజిద్, తాసిల్దార్ మక్తర్ పాషా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విలా సాగర్‌లో జోరుగా హుషారుగా సమ్మర్ క్యాంపులు

- ప్రోత్సాహం ఉంటే ఉత్సాహంగా రాణిస్తామంటున్న గ్రామస్తులు
- శిక్షణలను పరిశీలించిన హెచ్ఎం బొలగం శ్రీనివాస్

**సూర్య బోయినపల్లి**

మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 1నుండి ప్రారంభమైన సమ్మర్ క్యాంపులలో ఉల్లాసంగా ఉత్సాహంగా జోరుగా హుషారుగా గ్రామస్తులు పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారు. విలాసాగర్ హైస్కూల్ ఆవరణలో వాలీబాల్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్ రైటింగ్ శిక్షణ శిబిరాలను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్), జిల్లా యువజన క్రీడల శాఖ, కంప్యూటర్ శిక్షణ అమె





రికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ శిబిరాలలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని నిత్యం తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఆయా రంగాలలో పరిజ్ఞానాన్ని, పనితీరును మెరుగుపరుచుకుంటున్నారు. వాలీబాల్ శిక్షణను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పంతం ప్రభాకర్, కంప్యూటర్ కో ఆర్డినేటర్ శైలజా, ఇంగ్లీష్, రైటింగ్ సౌమ్య, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మణిల ఆధ్వర్యంలో ఆయా రంగాలలో మెలకువలు నేర్చుకుంటున్నారు. తమను ప్రోత్సహించే వారు ఉంటే ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని జాతీయస్థాయిలో రాణించేందుకు తాము వెనుకాడేది లేదని, కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, రైటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్టలలో తాము మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నామని శిక్షణ పొందుతున్న వారు పేర్కొంటున్నారు. ఈ శిక్షణ ఉదయం, సాయంత్రం వేళల్లో కోన సాగుతున్నాయి. ఈ నాలుగు శిక్షణ శిబిరాలలో దాదాపు 160 మందికి పైగా శిక్షణ తీసుకుంటున్నారు. ఈ శిబిరాలను నిత్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి కావలసిన సదుపాయాలను, అల్పాహారం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాలలో మంచి పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యతో పాటు క్రీడా,అన్ని రంగాలలో సైతం తాము విద్యార్థులు రాణించేందుకు కృషి చేస్తామని,ప్రభుత్వ బడుల్లో బడి ఈడు పిల్లలను గ్రామస్తులు చేర్పించి పాఠశాల అభివృద్ధి కోసం దోహదపడాలని, ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సౌకర్యాలు పాఠశాలలో విద్యార్థులు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.

## ఆపదలో ఆదుకున్న పెద్ద కొడుకు

- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**

మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శోభ నిన్న కరెంట్ షాక్‌తో మృతిచెందగా, నిన్న ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చి నేడు



50,000 వేయిల చెక్కును బాధిత కుటుంబానికి అందించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో... తడిసి మొలకెత్తుతున్న ధాన్యం...

- వడ్ల కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్న అన్నదాతలు
- మొలకెత్తిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతులు

**సూర్య గంభీరావుపేట**





రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల నుండి వరి ధాన్యం తరలించక పోవడమే కాకుండా అకాల వర్షాలు అన్నదాతకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. వరుసగా ప్రతిరోజు వర్షం కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉన్న వరి ధాన్యం మొలకెత్తుతోంది. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో 30 రోజులుగా ధాన్యం తరలించకపోవడంతో మొలకెత్తుతున్నాయని ఆవుల బిక్షపతి, ఆవుల రాజశేఖర్, కాసా బాలయ్యలతో పాటు పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, తూకం వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని అన్నదాతలు కోరుతున్నారు.

## తడిసిన ధాన్యం గింజను కొనుగోలు చేయాలి

- యువ రైతు అక్కేం నాగరాజు

**సూర్య ఇల్లంతకుంట**



ఐకేపీ ద్వారా కొనుగోలు కేంద్రాల్లో తడిసిన దాన్యంను, కటింగ్ లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని యువ రైతు అక్కేం నాగరాజు శుక్రవారం పత్రిక ప్రకటనలో కోరారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో దాదాపుగా వరి ధాన్యం అరబోసి నెలలు గడుస్తున్నా సరైన సమయానికి లారీలు రాక సరైన సదుపాయాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వల్ల కొన్ని గ్రామాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిచిందని తెలిపారు. అట్టి ధాన్యన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉండే విదంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన చెపురి అర్చన గణేష్

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో తన పుట్టినరోజు సందర్భంగా బోయినపల్లి మండలం తడగొండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ పంచాయితీ మాజీ కోఆప్షన్ సభ్యురాలు చెపురి అర్చన గణేష్ వారి కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేన పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ చిందం రమేష్,శిలం తిరుపతి,చిందం రమ తిరుపతి,బూరుగుపల్లి రమేష్,హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో ఎన్‌సిడి పై అవగాహన సదస్సు

- డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి డా. శైలంద్ర నాద్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్.సి.డిపై డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి డాక్టర్ శైలేంద్ర నాథ్ అవగా హన సదస్సు నిర్వహించారు. బీపీ షుగర్ క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై ఏఎన్ఎంలకు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ఓ రమేష్, వినోద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 24 మే 2025




# రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

**- అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం చల్గల్ వ్యవసాయ మార్కెట్‌లో కోనాపూర్, తిప్పన్నపేట గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,రైతులు అధైర్య పడవద్దు అని,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి చర్యలు తీసుకున్నాం అని, అధికారులతో మాట్లాడానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు విషయంపై కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో మాట్లాడి తడిసిన ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డ్ స్థాయిలో 60లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయటం జరిగింది. వడ్ల కొనుగోలులో హమాలీల కొరత కూడా కొంత ఆలస్యం కావడం కారణమైందన్నారు. నైరుతి రుతుపవనాలు ముందుగా రావడం వల్ల కూడా నష్టం జరిగిందనీ, ప్రకృతి వైపరీత్యం ను ఎవరు ఆపలేరనీ, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామనీ, చల్గల్‌లో 1444 క్వింటాళ్ల సన్న వడ్లను కొనుగోలు చేశామన్నారు. పేద, సన్న కారు రైతులకు రైతు భరోసా అమలు చేయటం, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయటం జరిగిందనీ అన్నారు. అకాల వర్షాలు ఉన్న నేపథ్యం లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నా.ప్రభుత్వ పరంగా అండగా ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మల్లారెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ లు దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,పెండెం రాములు,బాల ముకుందం,కోల శ్రీనివాస్,శేఖర్ గౌడ్,గంగారెడ్డి,పురిపాటి రాజిరెడ్డి,బోనగిరి నారాయణ, ceo వేణు, మల్లేష్, కొప్పుమహేష్, వెంకటేష్, అధికారులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు అధైర్య పడవద్దు...

**ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది - మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



రైతులు ఎవరు అధైర్య పడవద్దని,తడిసిన ప్రతి వడ్ల గింజని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలంలోని మూటపల్లి, భూపతిపూర్, నియోజకవర్గం లోని పలు గ్రామాలలో తూకం జరిగిన ధాన్యం సంచులు నిలువ ఉండడంతో విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పైన హర్షం వ్యక్తం చేస్తున్నానీ ఆయన అన్నారు.ఇప్పటికి రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గత సంవత్సరం ఈ సమయానికి 3లక్షల 50వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ కాగా, ఈ సంవత్సరం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగింది అని అన్నారు.గతంలో కన్న మెరుగు ఉందని,వడ్లు పట్టడం కటింగ్ లాంటి కోతలు లేవు అని అన్నారు.గతంలో 5 కిలోల వరకు కోతలు పెట్టారు అని అన్నారు.రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తడిసిన ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని, ఇప్పటికే సంబంధిత జిల్లా కలెక్టరేట్‌కి అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు.ఎక్కడ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరించపడేలా చూస్తానని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు.అకాల వర్షాలతో వాహనాల ఇబ్బంది కాని,తూకం సమస్య ఏర్పడడంతో వెంటనే కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని పరిశీలించి, అధికారులతో మాట్లాడి వాహనాల సమస్యని పరిష్కరించాలని,అకాల వర్షం ఉంది కాబట్టి వెను వెంటనే ధాన్యం తూకం వేసి లోడ్ చేయాలని సెంటర్ సిబ్బందికి ఆయన సూచించారు. మీరు వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజు రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, మండల నాయకులు మహిపాల్ రెడ్డి, జలంధర్ రెడ్డి, రమేష్ ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరపై సంఘీభావం ప్రకటించిన ఉపాధ్యాయులు

**సూర్య సారంగాపూర్**



గత వారం రోజుల క్రితం భారత ఆర్మీ సైన్యం పాకిస్తాన్ లోని తీవ్రవాదుల తవరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో తీవ్రవాదుల స్థావరాలపై దాడి చేయడం పట్ల సారంగాపూర్ మండల ఉపాధ్యాయులు సంఘీభావం ప్రకటించారు. కాశ్మీర్లోని పహల్గామ్‌లో గత పది రోజుల క్రితం ఆర్మీ వేషధారణలో తీవ్రవాదులు హిందువులను హతమార్చడం పట్ల నిరసిస్తూ శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయులు భారత ఆర్మీ జవాన్లు చూపిన తెగువను ప్రశంసిస్తూ,పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారత ఆర్మీ జవాన్లను ఈ సందర్భంగా మండల విద్యాధికారి కిషోర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.ర్.టి.యు జిల్లా నాయకులు గోవర్ధన ప్రసాద్, ఉపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**- ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన**

**- భారీగా నిలిచిపోయిన వాహనాలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట జాతీయ రహదారిపై రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. జగిత్యాల-ధర్మపురి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నెల రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లు చేయటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న జగిత్యాల అదనపు కలెక్టర్ బిఎస్ లత ధర్నా చేస్తున్న రైతుల వద్దకు చేరు కొని రైతులతో మాట్లాడారు. త్వరగా కొనుగోళ్లు పూర్తిచేస్తామని రైతులకు ఆమె హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## ఇబ్రహీంపట్నం ఎస్ఐకి ఘన సన్మానం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఉత్తమ ఎస్.హెచ్.ఓగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్,డిజిపి నుండి ప్రశంస పత్రం అందుకున్న ఎస్ఐ అనిల్ తెలంగాణ రాష్ట్రంలో 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లో ఎస్.హెచ్.ఓగా ఎంపిక కాగ అందులో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఉత్తమ ఎస్.హెచ్.ఓగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. క్యూఆర్ కోడ్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా బుధవారం ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ బెస్ట్ ఎస్.హెచ్.ఓగా అవార్డును, క్యాష్ రివార్డును డిజిపి చేతుల మీదుగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో అందుకోవడం గొప్ప విషయం అని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మైలారపు రామ్ బాబు, సెక్రటరీ ఎల్మి రవి,క్యాషియర్ దొంతుల లక్ష్మి నారాయణ,కోట కిరణ్ కుమార్, పడిగల శ్రీనివాస్,చింత లవకుమార్,సంతోష్,చిటిమెళ్ళి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నవగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న విప్ ఆది

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం చిన్న మెట్‌పెల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో చక్ర పాణి మాధవాచార్యుల వైదిక నిర్వహణలో ధ్వజ స్తంభ నవగ్రహ ల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు, మెట్ పల్లి సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,జై రెడ్డి,ఎకంబర్, నరసింహ రెడ్డి, ఆనందం,చిన్నా మెట్ పల్లి మాజీ ఉప సర్పంచ్ రహీం,మహేష్ రెడ్డి, మాధవ రెడ్డి,తిరుపతి రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, వెంకట గిరి,కల్లెద గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఎండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్,పిట్టల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలే ప్రాణ కోటి మనుగడకు జీవనాధారం

**- మున్సిపల్ కమిషనర్ మనోహార్ గౌడ్**

**సూర్య,రాయికల్**



మానవ మనుగడ సవ్యంగా కొనసాగాలంటే మొక్కలే ప్రాణ కోటి మనుగడకు జీవనాధారం అని రాయికల్ మునిసిపల్ కమిషనర్ మనోహార్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్టలపై,చెరువు కింద విరివిగా మొక్కలు నాటాలని,వాటి సంరక్షణ బాధ్యత మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలన్నారు.రానున్న వర్షకాలంలో మొక్కలను నాటి పచ్చదనంతో విరజిల్లేలా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరం తీసుకుందామని అన్నారు.అనంతరం మెప్మా ఆర్పిలకు మొక్కలు నాటే కిట్లను అందించారు.మెప్మా డీఎంసీ సునీత, సిఓ శరణ్య, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

**సూర్య పెగడపల్లి**



మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపిక మండల ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ కు దరఖాస్తు చేసుకున్న (651)మంది దరఖాస్తుదారులకు, మండల పరిధిలోని ఏడు బ్యాంకుల మేనేజర్లు, మౌఖిక పరీక్ష కమిటీ పాల్గొని 380 మందిని ఇంటర్వ్యూ నిర్వహించారు. దశలవారీగా ఇంటర్వ్యూలు ఈనెల 27 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మండల ప్రత్యేక అధికారికే వేణు గోపాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మంగళారపు మహేందర్, ఐకెపి ఎపిఎం సమత, ఎస్సీకార్పొరేషన్ ప్రతినిధి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని చింతకుంట శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో ఏనిమిదవ శుక్రవారం ఏకాదశి రోజున అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ప్రతి శుక్రవారం అమ్మ వారి ప్రసాదంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమము లో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వడ్లగట్ల రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు మహిళా సమితి సభ్యులు వడ్లగట్ల స్వాతి, భారతాల గీత, లత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

**-కొనుగోలు సెంటర్లతో రైతులకు మేలు -ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**- సుల్తానాబాద్ కేడీసీసీ బ్యాంకు నూతన భవనం ప్రారంభోత్సవం**

**సూర్య - సుల్తానాబాద్**

ప్రాథమిక సహకార సంఘాలను అభివృద్ధికి, సింగిల్ విండో ల ఆర్థిక పటిష్టతకు, మరోవైపు రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో .2 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన కేడీసీసీబీ సుల్తానాబాద్ బ్రాంచ్ నూతన సొంత భవనాన్ని ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా కేడీసీసీబీ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, 2012 లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సింగిల్ విండోలకు





ధాన్యం కొనుగోలు సెంటర్లను అప్పగించడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో కేడీసీసీబీ అధ్యక్షుడు రవీంద్రరావు ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రూ .60 కోట్లను సన్న వడ్లకు బోనస్ గా రైతులకు చెల్లించి రాష్ట్రంలోని ముందంజలో ఉందని అన్నారు. అనంతరం కేడీసీసీబీ అధ్యక్షులు రవీంద్రరావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో తొలిసారిగా పెద్దపల్లి జిల్లాలో పిఎసిఎస్ లకు ప్రభుత్వం సోలార్ యూనిట్లు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. రైతుల సంక్షేమానికి తమ బ్యాంకు అభివృద్ధికి సింగిల్ విండోల అభివృద్ధికి ఎమ్మెల్యే విజయ రమణారావు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు, మంథని, రామగుండంలో ఒకటి చొప్పున సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని, ఈ ఉత్పత్తుల ద్వారా ఆయా సింగిల్ విండోలు ఆర్థికంగా లాభాలు గడిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కేడీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈఓ సత్యనారాయణరావు, జిల్లా డైరెక్టర్లు, వివిధ సింగిల్ విండోల చైర్మన్లు, కార్యదర్శులు, బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, డి. దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మురంగా సాగుతున్న పార్మర్ రిజిస్ట్రీ

**సూర్య ఎలిగేడు**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం లోని 12 గ్రామాల్లో పార్మర్ రిజిస్ట్రీ ముమ్మురంగా సాగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమాపతి అన్నారు. మండల కేంద్రం లోని రైతు వేదిక లో ఆయన విలేకరుల తో మాట్లాడారు. మండలం లోని పలు గ్రామాల్లో గత 10 రోజుల నుండి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు తమ భూమి వివరాలను సంబంధించిన ఏ ఈ వో లు నిర్వహించే కార్యక్రమానికి విధిగా హాజరై నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటల్లైజేషన్ చేయడానికి ప్రతి రైతుకు 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్య కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు దాని ద్వారా అమలు చేయబడుతాయి అని పేర్కొన్నారు. దీని కొరకు సంబంధించిన రైతులు ఆధార్ నెంబర్, పట్టాదారు పాస్ బుక్, ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ అత్యవసరమని అన్నారు. ఎలిగేడు క్లస్టర్ పరిధిలో 3228 మంది రైతు లకు గాను 618,సుల్తాన్ పూర్ క్లస్టర్ పరిధిలో 2293 కు గాను 248,దూళి కట్ట క్లస్టర్ పరిధిలో 2322 గాను 189 మంది రైతులు శుక్రవారం వరకు 1055 మంది పార్మర్ రిజిస్ట్రీ చేసుకున్నట్లు ఆయన తెలిపారు.మిగితా రైతులు గ్రహించి సత్వరమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఆయన తో ఏ ఈ ఓ సురేష్, గణేష్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల వద్ద సకాలంలో ధాన్యం దించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- రైస్ మిల్లులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**


**సూర్య- సుల్తానాబాద్**



రైస్ మిల్లుల వద్ద ధాన్యం సకాలంలో దించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచిం చారు. సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామంలోని లోని మిథుల ఇండస్ట్రీస్ రైస్ మిల్లును శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిస్తున్నామని, మిల్లులో వద్ద ధాన్యం వేచి ఉండకుండా వెంటనే దించుకోవాలని మిల్లర్ల యజమానులకు సూచించారు.ప్రభుత్వం అందించిన ధాన్యానికి సంబంధించి సీ.ఎం. ఆర్. రైస్ ను నిర్దేశిత గడువు లోగా సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, డి.టి.సి.ఎస్.లు మహేష్, రవీందర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి చేయూత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన పుట్ట రజితకు వివాహం కుదిరింది. కాగా రజిత తండ్రి శంకరయ్య 15 ఏండ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో రజితకు వివాహం చేయడం తల్లి రాధమ్మకు శక్తికి మించిన భారంగా మారింది. ఆమె కుటుంబ పరిస్థితిని కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో నిరుపేద వధువు వివాహానికి లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యుల సహకారంతో సేకరించిన 22116/- రూపాయలు ఈ రోజు అమ్మాయి కి పెళ్లి పందిరిలో అందించారు. పెద్దమనసుతో నిరుపేద యువతి వివాహానికి చేయూతనందించిన లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యులను పన్నూర్ గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్, సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్, ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి, లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల కళాశాలల మూసివేత

# నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆజాద్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




రాష్ట్రంలో 12 సాంఘిక సంక్షేమ గురుకులాల జూనియర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆజాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి నిర్ణయం వల్ల 11 జిల్లాల్లో దాదాపు వందలాది మంది విద్యార్థులు విద్యకు దూరమవుతారని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థులు నీట్ ఎంసెట్ ఫలితాల్లో గురుకు లాల విద్యార్థులు కార్పొరేట్ కళాశాలకు దీటుగా పోటీపడి మంచి ర్యాంకు లు మార్కులు సాధిస్తారని గుర్తు చేశారు. విద్యార్థులు లేరనే సాకుతో గురు కులాల కళాశాలలను మూసివేయడం సమంజసం కాదని తెలిపారు. గురుకులాల కళాశాలలకు అభివృద్ధికై మరిన్ని నిధులు కేటాయించి మరింత బలోపేతం చేయాలని కోరారు. వసతులు కల్పించి నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. పేద విద్యార్థులు తల్లిదండ్రులకు ఆశగా ఉండే గురుకులాల కాలేజీలను మూసివేయడం తగదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగాన్ని ప్రోత్సహించకుండా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు.

## హెచ్.ఆర్.డి జీఎంను సన్మానించిన సీ&ఎండీ బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి హెచ్. ఆర్.డి జీఎం గుంజపడుగు రఘుపతిని శుక్రవారం సీ&ఎండీ నేనావత్ బలరాం నాయక్ సన్మానిం చారు. ఈ నెలాఖరులో పదవీ విరమణ పొందుతున్న క్రమం లో రఘుపతికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎండీఏ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణతో బోధన నైపుణ్యాల అభివృద్ధి

**- కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



శిక్షణతో బోధన నైపుణ్యాల అభివృద్ధి కాల్వ శ్రీరాంపూర్ తాహాసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు జరుగుతున్న ఉపాధ్యాయ వృత్తాంతర శిక్షణ, బోధనా కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు. గతంలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన తహసిల్దార్ ప్రస్తుత ఉపాధ్యాయులకు బోర్డుపై రాసి వివరిస్తూ ఉపాధ్యాయ బోధనపై పలు సూచనలు సలహాల

ం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు అన్ని సబ్జెక్టులలో శిక్షణతో పాటు డిజిటల్ బోధన పట్ల ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలపడతాయన్నారు. అదేవిధంగా తను స్వయంగా రచించిన లిటిల్ బాలల కథల పుస్తకాన్ని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ కు అందజేశారు. కష్టమైన సైన్స్ పాఠాలను అందరికీ తెలిసేలా చక్కగా చిన్ని చిన్ని కథల్లో ప్రచురించిన లిటిల్స్ కథల పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉందని దానిని మరింత కొనసాగింపు నకు ఉపాధ్యాయులు కృషి చేస్తారని మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్పీలు స్వప్న ,సంపత్, వేణు , కుమార్, భానుచందర్ , దేవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాలకుర్తి తాసిల్దారుగా సునీత

**సూర్య పాలకుర్తి.**



పాలకుర్తి తాసిల్దారుగా జేరిపోతుల సునీత శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇక్కడ పని చేసిన తాసిల్దారు బదిలీ కావడంతో సునీత పాలకుర్తి కి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది ఆమెను అభినందించారు. సునీత గత ఎన్నికలకు ముందు కొద్ది రోజులు ముందు ఇక్కడ పనిచేయడం జరిగింది.

సూర్య



# సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు -త్వరలో పూర్తి కార్యాచరణతో ఎంఓయు**

**-అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి,-సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనపై కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో చర్చించారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు. త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీ తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వారు తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు




సాధించిందని కార్మికులు, సమీప గ్రామాల ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడితే అది అన్నిటికన్నా పెద్ద సంక్షేమ కార్యక్రమం అవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా అందరినీ గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చన్నారు. సింగరేణి చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి కార్మికు ల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువ మంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివి ఉన్నారని, పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతు న్నారని, అటువంటి వారి కోసం అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి పై చదువులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశం సింగరేణి సంస్థకు ఉందని చైర్మన్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు చాలా మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పట్టాలను సాధించారని తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థను సందర్శించిన వైస్ ఛాన్స్ లర్ శ్రీ ఘంటా చక్రపాణిని చైర్మన్ మరియు అధికారులు ఘనం గా సన్మానించారు. ఓపెన్ యూనివర్సిటీ నుంచి రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ (అకాడెమిక్) ప్రొఫెసర్ పుష్ప ఘంటా చక్రపాణి, డైరెక్టర్ (యూజీసీ-డీ ఈబీ ఎఫైర్స్) ప్రొఫెసర్ పల్లవి కబ్డే, పీఆర్ఓ డాక్టర్ వేణుగోపా ల్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెం ట్ ఎస్.డి. ఎం.సుభాని, జీఎం (హెచ్ ఆర్ డి) గుంజపడుగు రఘుపతి, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి రాజశేఖర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 171 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 66 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 19 మంది ఉద్యోగులు హాజరై,18 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు డి. తిరుపతి రావు, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడబిడ్డ పెళ్లికి సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి పుట్ట రజితకు వివాహం కుదిరింది. కాగా రజిత తండ్రి శంకరయ్య 15 ఏండ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో రజితకు వివాహం చేయడం తల్లి రాధమ్మకు శక్తికి మించిన భారంగా మారింది. రజిత పెళ్లి శుక్రవారం పన్నూరులో జరగనుండగా, ఆమె కుటుంబ పరిస్థితిని మిత్రుడు చేతి రవీందర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, డైరెక్టర్ , మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే లయన్స్ క్లబ్ సభ్యులకు మరియు సింగరేణి యువ బలగం ప్రతినిధి బుడిగే క్రాంతి కి వివరించగా దాతల సహకారంతో పుట్ట రజిత 17 తులాల వెండి పట్టీలు మరియు సింగరేణి యువ బలగం సభ్యులు కన్నూరి సంపత్ వారి కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. నిరుపేద ఆడ బిడ్డ వివాహానికి సహాయం అందించి పెద్ద మనసు చాటిన ప్రతి ఒక్కరికి పేరుపేరున లయన్స్ క్లబ్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, సభ్యులు మేకల మారుతి యాదవ్, తీగల శ్రీధర్, బెల్లం జ్యోతి శ్రీనివాస్,అసం తిరుపతి, పరమకుశం శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు తెలంగాణ ఫోరం ఆహ్వానం

**సూర్య మంథని**




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మే 28న పెద్దపల్లి లో తలపెట్టిన సభకు హాజరు కావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ధన్వాడలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి ఈనెల 28న పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని గార్డెన్ లో తెలంగాణ ఉద్యమకారుల కు ఘన సన్మాన కార్యక్రమం ఉందని తమరు తప్పక రావాలని ఆహ్వానించారు. జిల్లాలోని ఉద్యమకారులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, నూనె రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, మంథని డివిజన్ కన్వీనర్ గోగుల రాజు రెడ్డి, మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, కార్యదర్శి పల్లె రాజయ్య, మండల ఉపాధ్యక్షులు రోడ్డు లింగయ్య, మండల ఉపాధ్యక్షులు కండేల సమ్మయ్య పాల్గొన్నారు.

## పుష్కరాల ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**-జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**సూర్య మంథని**



సరస్వతీ పుష్కరాల ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి విమర్శించారు. మంథని కేంద్రంలోని బస్ స్టాండ్ ప్రాంగణాన్ని సందర్శించి ప్రయాణికుల ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల సందర్భంగా మంథని బస్ స్టేషన్లో కాళేశ్వరం ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన టెంట్ కూలిపోయి వర్షం నీటితో బస్ స్టాండ్ ప్రాంగణం నిండిపోయి ఉన్న ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకుండా అధికారులు ఉన్నారని,ఇప్పటికైనా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని, బస్ లకు ఇబ్బంది లేకుండా వేరే జిల్లాల నుండి బస్‌లు తెప్పించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారితో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతారవేని క్రాంతి కుమార్, మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఓబీసీ మండల అధ్యక్షుడు రేపక శంకర్,మండల నాయకులు విష్ణు, శంకర్,సంతోష్, జెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన సిపి

**-సి పి అంబర్ కిషోర్ ఝా**

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు లో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న పోలీస్ స్టేషన్ భవనాన్ని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం ఎలిగేడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కోసం నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే పోలీస్ స్టేషన్ ను ప్రారంభిస్తామని సమయం ఎప్పుడనే విషయాన్నీ తెలియజేస్తామని అన్నారు. భవనం లోని గదులు, చేసిన ఏర్పాట్లు ను పరిశీలించారు. పూర్తి స్థాయి లో లైట్లను ఏర్పాటు చేసి అవసరం ఉన్న చోట రంగులు వేసి శుభ్రంగా ఉంచాలన్నారు. మండలం లో ఉన్న జనాభా, ఎన్ని గ్రామాలున్నాయని సి ఐ నీ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, జూలపల్లి ఎస్ ఐ సనత్ కుమార్, పి సి లు పవన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బోనాల మహోత్సవానికి విరాళం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఈనెల 25,26,27 తేదీలలో నిర్వహించే పోచమ్మ, ఎల్లమ్మ, కంట మహేశ్వరుని బోనాల మహోత్సవానికి సురక్ష హాస్పిటల్ వైద్యులు డాక్టర్ తిరుపతి డాక్టర్ స్వర్ణలతలు రూ 8 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు డాక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్, తిప్పని కుమార్ గౌడ్, ఉయ్యాల స్వామి గౌడ్, ఉయ్యాల నరేష్ గౌడ్, కూనూరి ప్రవీణ్ గౌడ్, పులి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే

**- డా.సంజయ్**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం మోహనరావు పేట గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లలో నెలల తరబడి జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు.వరి పంట కోసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయలేదని అధికారుల పై ఎంఎల్ఏ ఆగ్రహం వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం జరుగుతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడా సమర్థవంతంగా నిర్వహించలేదని ప్రభుత్వపై విమర్శలు గుప్పించారు. సాయంత్రం వేళలలో ఉరుములు, ఈదురుగాలులు కూడిన వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు,మరో వైపు నియోజకవర్గంలో తూకం వేసిన ధాన్యం బస్తాల నిల్వలు ఉన్నాయని, లారీల కోసం రైతులు ఎదురు చూసురున్నారని మరో పది రోజులు గడిస్తే వర్షాలు కృస్తాయని నిర్వహించే ధాన్యం పరిస్థితి ఏమిటని ఎమ్మెల్యే సంజయ్, ప్రశ్నించారు.

## పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారుల ఎంపిక

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని సారంగాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ పేర్కొన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్, గిరిజనులకు, ఈ బీసీ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న ఈ బీసీ 18 మందిని, ముస్లిం మైనార్టీ 12 మంది, ఎస్టీ కార్పొరేషన్ కింద 76 మంది దరఖాస్తుదారులకు మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాజయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ దత్తయ్య దత్తయ్య, ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# చినుకు పడితే చిత్తడే...

## - అధ్వానంగా మారిన కొత్తపల్లి రోడ్డు - అడుగుకో గుంతలతో ప్రజల ఇబ్బందులు - పాలకుల నిర్లక్ష్యం - గ్రామస్తుల పాలిట శాపం

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి ప్రధాన రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారి గుంతలతో అధ్వానంగా తయారయింది. చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారింది. ఈ రోడ్డుపై వాహన దారులు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టు కుని ప్రయాణం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లి రోడ్డులో అడుగుకో గుంత ఉండడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణిం చాలంటే హడలి పోతున్నారు. చిన్న వర్షానికి గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొత్తపల్లి ఎల్లమ్మ ఆలయం నుండి శిలాజి నగర వరకు కేవలం 4కిలోమీటర్ల ప్రయాణించాలంటే నరకం చూస్తున్నామని, ఈ ప్రాంత పాలకుల నిర్లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా మరమ్మతులు చేయకపోవడంతో రోడ్డు ఇలా దాపురించిందని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ రహదారి గుండా ప్రతినిత్యం వందల మంది ప్రయాణం చేస్తుంటారని, వెంటనే ప్రభుత్వం స్పందించి డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





**- రోడ్డు నిర్మాణం చేపట్టాలి...**
**బినమేని శ్రవణ్ యాదవ్, కొత్తపల్లి**



కొత్తపల్లి ప్రధాన రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చేసి డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి. గుంతలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఎన్ని ప్రభుత్వాలు మారినా కొత్తపల్లి గ్రామాన్ని పాలకులు ఎవరు పట్టించుకోవడం లేదు. వెంటనే ప్రభుత్వం స్పందించి రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరు చేయాలి.

**- పాలకుల నిర్లక్ష్యంతో...**
**డాక్టర్ గౌటే గణేష్, కొత్తపల్లి**



ఈ ప్రాంత పాలకుల నిర్లక్ష్యంతో కొత్తపల్లి ప్రధాన రోడ్డు అధ్వానంగా తయారైంది. ఎన్నో ఏళ్లుగా అనేక పోరాటాలు చేస్తున్న గాని డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయడం లేదు. ప్రభుత్వాలు మారినా మా కొత్తపల్లి గ్రామ ముఖచిత్రం మార దం లేదు. గుంతలు గా మారిన రోడ్డుతో ఎంతో మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. పాలకులు అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రధాన రోడ్డుకు నిధులు మంజూరికి కృషి చేయాలి.

# వ్యాపారులు నిబంధనలు అతిక్రమించొద్దు

## - రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ తెచ్చుకోవాలి - పంట చేతికొచ్చే వరకు రసీదు భద్రపరుచుకోవాలి - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ఫర్టిలైజర్ వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్డు మార్గంలో పలు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా రికార్డులు పరిశీలించి విత్తనాల నిల్వ, అమ్మకాలకు సంబంధించిన వివరాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్‌కు సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ ఆశ్రయించరాదని అన్ని ఎరువులు, విత్తనాలను గరిష్ట చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని ఆదేశించారు. అవ సరాన్ని బట్టి ఎరువులు నిల్వ చేసుకోవాలని సూచించారు. దుకాణంలో ఉన్న ఎరువులు, విత్తనాల ధరలతో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ వెంట తెచ్చుకోవాలని, పంట చేతికి వచ్చేవరకు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కరీంనగర్ ఏడీఏ కె. రణధీర్ కుమార్, కరీంనగర్ అర్బన్ ఏవో ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.





## ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ అకాల మరణం

**సూర్య, కరీంనగర్ టౌన్**



ఎల్ఐసి కరీంనగర్ డివిజన్ సారథి, సీనియర్ డివిజనల్ మేనేజర్ జాక్వెలిన్ అబ్రహం ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసు పత్రిలో మరణించినట్లు మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర రావు ఒక సంతాప ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 తేదీన తన భర్త, బంధువులతో కలిసి టెంపో ట్రావెలర్‌లో టూర్ వెళుతుండగా తంజావూరు సమీపంలో జరిగిన ప్రమాదంలో ఆమె, ఆమె భర్త మరో నలుగురు చనిపోవడం విషాదకరమని ఆయన అన్నారు. ఏప్రిల్ 16వ తేదీన పదోన్నతిపై కరీంనగర్ డివిజన్లో రిపోర్ట్ చేసిన మేడం అతి తక్కువ కాలం లోనే కరీంనగర్ డివిజన్‌ను భారతదేశంలో అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు కూడా రూపొందించారని కానీ ఇంతలోపే ఇలా మృత్యువాత పడడం బాధాకరమని అన్నారు. ఇంత తక్కువ కాలంలోనే తనదైన ముద్ర ను వేశారని ఆమెకు ఆమె భర్తకు ఆత్మ శాంతి కలగాలని, తల్లిదండ్రులను కోల్పోయిన వారి పిల్లలకు ఆ భగవంతు డు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. డివిజనల్ మేనేజర్ నారాయణ, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, సిబ్బంది దివంగత అధికారికి ఘనంగా నివాళులు అర్పించారు.

## మహిళను చంపుతానని బెదిరించి డబ్బులు తీసుకున్న వ్యక్తి పై కేసు నమోదు

**- నిందితుడి కోసం ప్రత్యేక బృందం గాలింపు**

**సూర్య, కరీంనగర్**

మహిళను చంపుతానని బెదిరించి డబ్బులు తీసుకున్న వ్యక్తి పై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరం జన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే మే 23, 2025) ఉదయం 09:30 గంటల ప్రాంతంలో చింతకుంట నివాసిని మాంకాళి మీనా(37) కమాన్‌పూర్ గ్రామం నుండి కొండాపూర్‌లో జరుగుతున్న ఫంక్షన్‌కు వెళ్తుండగా బద్దిపల్లి శివారులో దోపిడీకి గురయ్యారు. ఉదయం 11:00 గంటల సమయంలో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి ఆమెను బెదిరించి, ఆమె వద్ద ఉన్న రూ.4,000 నగదు గల సంచిని లాక్కొని పారిపోయాడు. బాధితురాలు మీనా వెంటనే కేకలు వేయడంతో చుట్టుప క్కల వారు అక్కడికి చేరుకున్నారు. వారిని చూసిన దొంగ అక్కడి నుండి పారిపోయాడు. ఫిర్యాదురాలు ఇచ్చిన దరఖాస్తు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎక్స్‌టార్షన్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడింది. ఈ ఘటన పై కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి, కొత్తపల్లి ఎస్సై ఎస్. సాంబ మూర్తి స్పందిస్తూ, గుర్తు తెలియని ఆ వ్యక్తిని పట్టుకోవడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిందితుడిని త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని వారు పేర్కొన్నారు.

## ముగిసిన సీతారామ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణం లోని పాతవాడలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ధ్వజస్తంభ ఉత్సవ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం తో ముగిసింది. ఈ సందర్భంగా వేద పండితులు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజల మధ్య ప్రతిష్టించారు. అనంతరం పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, అన్నప్రసాద వితరణ కార్యక్ర మాలు వేద పండితులు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను వాహనంపై చక్కగా అలంకరించి మేళా తాళాలతో పట్టణంలో పురవీధుల గుండా కోలాటం ఆడుతూ ఊరేగింపు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ధ్వజస్తంభం దాత క్యాస చక్రధర్ - భారతి, ఉత్సవ విగ్రహాల దాత తణుకు వేణు గోపాల్- నీలిమ, హనుమత్ వాహ నం దాత కల్లెపు మోహన్ రావు - వినోద, వేద పండితులు శ్రీధరాచా ర్యులు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## విత్తన డీలర్లతో ఎస్ఐ సమావేశం

**సూర్య, వీణవంక**



జమ్మికుంట రూరల్ సర్కిల్ సిఐ సూచనల మేరకు వీణవంక మండల ట్రైనీ ఎస్ఐ సాయి కృష్ణ శుక్రవారం వ్యవసాయ అధికారితో కలిసి విత్ర నాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించే డీలర్లతో వీణవంక పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మకానికి పాల్పడకూడదని, గుర్తు తెలియని వ్యక్తులకు పురుగు మందులు, కీటక నాశకాల అమ్మకాలు చేయ వద్దని సూచించారు. పురుగు మందులు అమ్మేటప్పుడు రైతు ఆధార్, పాస్ బుక్ జిరాక్స్, ఫోన్ నంబర్ తీసుకొని రిజిస్టర్‌లో నమోదు చేయాలని, లాట్ నంబర్, పిసి నంబర్ సరిగా ఉండాలని, సరైన లైసెన్సు ఉన్నవారే అమ్మకా లు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణ మండలం ఇల్లందకుంట, వీణవంక, మండలాల చెందిన 86 మంది లబ్ధిదారులకు రూ. 30, 44,000/-విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు, జమ్మికుంటకు పట్టణానికి చెందిన లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రమాద బాధితున్ని పరామర్శించిన గౌడ సంక్షేమ సంఘం నాయకులు

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన సుద్దాల పోషమల్లు గౌడ్ వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కి కల్లు గీసి చెట్టు నుండి కిందికి దిగుతున్న క్రమంలో గత నెల 26న ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి తీవ్ర గాయాలపాల య్యారు. తీవ్ర గాయాల పాలైన పోషమల్లు గౌడ్‌ను సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు జాగిరి అంజి గౌడ్ ఆదేశాల మేరకు చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జి బుర్ర రాజగౌడ్ రామ డుగు మండల ఇన్చార్జి మద్ది మనోజ్ కుమార్ గౌడ్ బాధితున్ని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో వీరి వెంట ఏగోలపు మల్లేశం గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మంది రంలో విత్తనాల విక్రయం లో ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లకు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెద్దపల్లి జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని, రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వానాకాలం పంటకు అవసరమైన ఎరువులు, డీఏపి టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని, డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను ఈ పాస్ యంత్రాల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రీన్ మ్యాన్యుర్ స్టాక్ ను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని అన్నారు. గత 2 సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం రెండింతలు అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకు ండా పంట కాలాన్ని రెండు వారాలు ముందుకు జరపాలని కోరుతున్నామని, దానికి అనుగుణంగా అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించే సమయంలో పంట కాలాన్ని రెండు వారాల పాటు ముందుకు జరుపడం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ



క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుం టామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నేరుగా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ నుంచి నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కృషి చేస్తున్నామని, డీలర్లు సైతం ఈ విషయంలో పూర్తి స్థాయి సహకారం అందించాలని అన్నారు. రైతులకు ఎక్కడ నష్టాలు రాకుండా నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు ఊరు పేరు లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదని అన్నారు. దిగుబడి కూడా ప్రభుత్వ రంగ సంస్థలో తయారు చేసిన విత్తనం బాగా ఉందని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం విత్తనాల రకాలు అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లాలో కనీసం పదివేల క్వింటాళ్లు ప్రభుత్వ రంగ విత్తనాలు అమ్మాలని డీలర్లకు సూచిం చారు. ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం తడిసిందని రైతులు అధైర్య పడద్దు

## - దాన్యం కుప్పలను ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలి - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో తడిసిన ధాన్యం కుప్పలను ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం బుగ్గారం మండలం మద్దునూరు గ్రామం ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు చేసిన సంచులను నానినట్లయితే వెంటనే బైల్డ్ రైస్ మిల్లర్లకు వెంటనే పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజు మిల్లులకు పంపాలి, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేకుండా



చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు సెంటర్లలోధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు .వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు . రైతులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అన్నారు సెంటర్ ఇంచార్జ్ అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట డిసిఓ మనోజ్ కుమార్, డిఎస్ఓ జితేందర్ రెడ్డి డి ఎం జితేంద్ర ప్రసాద్, బుగ్గారం తహసిల్దార్ ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల పక్షాన , సమాచార హక్కు దారుడిగా పోరాడిన వ్యక్తి నరేడ్ల శ్రీనివాస్

## - రాష్ట్ర బీసీ, పౌర సరఫరా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్**

నరేడ్ల శ్రీనివాస్ వినియోగదారుల పక్షాన , సమాచార హక్కు దారుడిగా పోరాడారు, ఫిలిం సొసైటీ లో కీలక సభ్యుడిగా ఉండి ప్రయోజనాత్మకమైన చిత్రాలను ప్రదర్శించడం ద్వారా ప్రజలను చైతన్య పరిచారని రాష్ట్ర బీసీ, పౌర సరఫరా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ ఫిలిం సొసైటీ లో సామాజిక ఉద్యమకారుడు ,గొప్ప మానవతావాది , లోక్ సత్తా ఉద్యమ నాయకుడు నరేడ్ల శ్రీనివాస్ విగ్రహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన వృత్తి జీవితం బ్యాంక్ ఉద్యోగి కి కూడా అనేక మందికి సహాయం చేశారు.. బ్యాంకు లో స్కీమ్స్ , లోన్స్ ఇప్పించారు. నీతి నిజాయితీ ,పారదర్శకంగా ఉండాలని శ్రీను అన్న



దగ్గర అనేక మంచి విషయాలు నేర్చుకున్నాం.. చొక్కా రావుని ఎలా మర్చిపోలేమో శ్రీను అన్న నీ కూడా మర్చిపోలేము.. చొక్కా రావుతో అనేక సంవత్సరాలు కలిసి పని చేశాం అని అన్నారు. చొక్కారావు శిష్యుడిగా శ్రీనివాస్ విగ్రహాన్ని ఫిల్మ్ భవన్ లో పెట్టడం అభినందనీయం.. ఆయన చేసిన మంచి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతాం... ఫిలిం సొసైటీ కి అనువుగా ఉండే స్థల సేకరణకు కలెక్టర్ సానుకూలంగా ఉన్నారు. ఆ భవనం నిర్మాణానికి నిధులు ఇప్పించే బాధ్యత నాది. ఈ జిల్లాకు పైడి జయరాజ్ లాంటి వారి చరిత్ర ఉంది అని అన్నారు. నరేడ్ల శ్రీనివాస్ కు నివాళులు అర్పిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, జి వీ శ్యాంప్రసాద్ లాల్, కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, లక్ష్మి గౌతమ్, వరాల మహేష్, ప్రకాష్ హెూల్లా, ఆర్ వి రావు, కోలా రామచంద్రారెడ్డి, సయ్యద్ ముజఫర్, అన్నవరం దేవేందర్, డా. రఘురాం, మాడిశెట్టి గోపాల్, మునిపల్లి ఫణిత, సదాశ్రీ, ఎన్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# రోడ్లపై నుండి ధాన్యం కుప్పల తీసివేత

**సూర్య, వీణవంక**







" రైతన్న జర ఆలోచించన్న " అనే శీర్షికన సూర్య దినపత్రికలో ఈనెల 20వ తేదీన మంగళవారం ప్రచూరితమైన వార్త కథనానికి స్పందన లభించింది. వివరాల ప్రకారం.... రైతులు ధాన్యం ఆరబోత రోడ్లపై పోస్తుండడంతో వాహనదారులకు తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో " రైతన్న జర ఆలోచించన్న " అనే వార్త శీర్షికన వార్తను ప్రచురించింది. స్పందించిన అధికారులు, పోలీసులు రోడ్లపై నుండి ధాన్యం కుప్పలను శుక్రవారం తీయించి వేశారు. మండలంలోని నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాల రోడ్డు పై గల ఎండు విత్తనాలు, మొక్కజొన్న బెండులు తొలగించడం జరిగింది. రోడ్డు పై ఇరువైపుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. ఎక్కడైనా రోడ్లపై అడ్డంకులు ఉన్నచో గ్రామం లోని అధికారులకు గానీ పోలీస్ వారికి గానీ తెలియజేయగలరని అధికారులు తెలిపారు. రోడ్లపై వెళ్ళేటపుడు జాగ్రత్తగా వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

**సూర్య ఎఫెక్ట్**

# అదుపు తప్పితే అంతే...!

## - కాలువపై దెబ్బతిన్న రక్షణ గోడ..

## - పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు.

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట నుండి కొత్తపల్లి గ్రామానికి వెళ్లే లింక్ రోడ్డు మధ్యలో ఏగువ మానేరు కుడి కాలువపై కల్వర్టు ప్రమాద కరంగా మారింది.



కల్వర్టు సైడ్ వాల్ పూర్తిగా దెబ్బ తినడంతో ప్రమాదం పొంచి ఉంది. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం కొత్తపల్లి గ్రామస్తులు వందల సంఖ్యలో వస్తూ ఉంటారు. రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారయి ంది. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దారి గుండా వెళ్లే వాహనదారులు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. వంతెన వద్ద ఎలాంటి హెచ్చరికలు లేకపోగా ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. అదుపు తప్పితే అంతే అన్నట్టుగా పరిస్థితి ఏర్పడింది. ప్రమాదాలు సంభవించక ముందే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఘనంగా పెద్దమ్మకు బోనాలు

## - హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమ్మ జాతరలో భాగంగా శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించి పెద్దమ్మకు నైవేద్యం సమర్పించారు. గ్రామంలో సంఘం సభ్యులు ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు



నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల్లతో సంఘ సభ్యులు, యువకులు ఆలయానికి బయలుదేరారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. పెద్దపులి వేషధారణలో డప్పు చప్పుల్లతో గ్రామంలో 3 రోజుల పాటు ఇంటింటికి వెళ్లి అరె నిర్వహించారు. పెద్దమ్మ జాతర సందర్భంగా నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సంమృద్ధిగా కురిసి పడి, పశు సంపదతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకోవడం జరిగిందన్నారు. ముదిరాజ్ సభ్యులు, మహిళలు పెద్దమ్మకు నైవేద్యం, ఓడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గండి నారాయణ, కొమిర శంకర్, పాల నర్సయ్య, పోగుల నర్సయ్య, మోహన్, దేవయ్య, సంఘం సభ్యులు, యువకులు, మహిళలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆరోపణలు సరికావు

**- ఇప్పటికైనా వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించిన జిల్లా మైనార్టీ సెల్**

**సూర్య మంథని**

మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆరోపణలు సరికావని పెద్దపెల్లి జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణం లోని మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో జిల్లా మైనార్టీ సెల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మైనార్టీ సెల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ, జమీల్ అహ్మద్ లు పుట్ట మధుకర్ మాట్లాడిన తీరుపై తీవ్రంగా ఖండించారు. గురువారం కాలేశ్వరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడిన తీరు చూస్తే చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. మంథని ప్రజలు ఒక్క సారి ఎమ్మెల్యే గా తప్పుదారిలో ఆకాశం కల్పిస్తే,ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకోకుండా అవినీతి అక్రమాల కు పాల్పడి, కోట్లాది రూపాయల ఆస్తులను సంపాదించుకొని, అడ్డు వచ్చిన వారిని భయ భ్రాంతులకు గురిచేస్తూ, దాదులకు ప్రేరేపి



ంచింది మీరు కాదాని విమర్శించారు. రాజకీయంగా వ్యక్తిగతంగా విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవాలి కానీ, ఐ.ఏ.ఎస్, దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ పై వ్యక్తిగత విమర్శలు,తప్పుడు ఆరోపణలు మానుకోవాలని తీవ్రంగా హెచ్చరిం చారు.ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకుంటే మైనారిటీలుగా మేమందరం మీయొక్క వ్యక్తిగత జీవితంలోకి రావాల్సి వస్తుందని హెచ్చరించారు. మంథనిలో గతంలో ఎమ్మెల్యే గా పనిచేసిన చంద్రుపట్ల రాంరెడ్డి తన ప్రత్యర్థుల గురించి వ్యక్తిగత జీవితంగా ఎన్నడూ మాట్లాడలేదని, రాజకీయ విమర్శలు చేశారని వారిని చూసి పుట్ట మధు నేర్చుకోని జ్ఞానోదయం కలగాలని అన్నారు. ప్రభుత్వం సరస్వతి పుష్కరాల కొరకు అధిక నిధులు కేటాయించి అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటే లక్షలాది మంది భక్తులు వచ్చి పుష్కర స్నానాన్ని ఆచరిస్తున్నారు. పుష్కరాల దగ్గర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేక దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాం సుందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జనగామ నర్సింగరావ ,ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ ,మైనారిటీ పట్టణ అధ్యక్షుడు ఏజాజ్,ముత్తారం మండల మైనార్టీ అధ్యక్షులు వాజిద్ పాషా ,వసియొద్దీన్ , యండి వలి, యండి నజీర్,మహబూబ్, అంతర్జాతీయ అవార్డు గ్రహీత ఖాజా మొయినోద్దీన్ మరియు ఖాజా మజారోద్దీన్ పాల్గొన్నారు.

# మారుపేర్ల సమస్యను పరిష్కరించాలంటూ ధర్నా

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ లో మారుపేర్లకు సంబంధించి విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను తాత్సారం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇక్కడికి సింగరేణి జిఎం కార్యాలయం ఎదుట బాధితులు ఐఎఫ్ టీయు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో గత 30 సంవత్సరాలుగా సక్రమంగా విధులు నిర్వర్తించి అనారోగ్య కారణాల వల్ల కార్పొరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్వాలిడెట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు మారుపేర్ల పై అభ్యంతరాలు వ్యక్తం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.




ఉద్యోగం చేసిన వారికి రెండు పేర్లు ఉన్నాయనే కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా గత 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. సింగరేణి లో ఉద్యోగం రాక ఎలాంటి ఉపాధి మార్గం లేక కార్మికుల పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, కుటుంబాల పోషణకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మారుపేరుల సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు నేటికీ మారుపేరుల సమస్యను పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కృష్ణ డిమాండ్ చేశారు. ఇంకా ఈ ఆందోళన కార్యక్రమంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్, బి.అశోక్, మారుపేర్ల బాధిత సంఘం నాయకులు శ్రావణ్, శ్రీనివాస్, రామిల్ల సందీప్, కొమరమ్మ, వెంకటేష్, రాజు, రామగుండం రీజియన్ కార్యదర్శి ఈ.రామకృష్ణ నాయకులు జి.మల్లేశం, చింతల శేఖర్, ఎస్.ప్రసాద్, ఏ.చంద్రయ్య, ఎం.కొమరయ్య, ఎడ్ల రవికుమార్, సదానందం తో పాటు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు మొలకెత్తుతున్న ధాన్యం,రోడ్డెక్కిన రైతన్నలు

**- వెంటనే కొనుగోలు చేయాలని రోడ్డుపై బైఠాయింపు**
**- సంఘీభావంగా బిఆర్ ఏస్ నాయకులు**
**- దావ వసంత సురేష్**

**సూర్య, రాయికల్**



అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలలో పోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాలని కోరుతూ రాయికల్ మండలంలోని శ్రీ రాంనగర్,సింగర్ రావు పెట్ గ్రామాల రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ సంఘటన తెలుసుకున్న తాజా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావా వసంత సురేష్ గ్రామాలలో అకాల వర్షాలతో తడిచిన వరి ధాన్యాన్ని, నాయకులతో కలిసి పరిశీలించి, రైతులకు మద్దతు గా రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన ధాన్యం చేతికి అందేలోగా అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్దైందనీ, ప్రభుత్వం వెంటనే స్పందించి తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.రేవంత్ ప్రభుత్వం రైతుని రాజుని చేస్తానని, రోడ్డు పాలు చేసిందని అన్నారు.ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డుపై ఎక్కడికి అక్కడ రైతులు ధర్నాలు చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని,గత బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా,తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు.రైతులు చేస్తున్న ధర్నా సంఘటన వద్దకు ఇన్చార్జి తహసిల్దార్ గణేష్,రెవిన్యూ సిబ్బంది వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా,నాయకులు రాజేశ్వర్ రెడ్డి, ,జలపతి రెడ్డి,గంగ రెడ్డి,రాజమౌళి,చంద్రయ్య,శ్రీను,రవి ,మల్లారెడ్డి, నరేష్,లక్ష్మణ్,లింగం,మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన పడొద్దు

**- తడిచిన ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**- కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



రైతులు ఎవరు అధైర్య పడవద్దని, ఆందోళన చెందవద్దని ప్రభుత్వం తడిచిన ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందనీ మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లోని తిప్పన్నపేట్, గోపాల్ రావు పేట్, మూటపల్లి,భూపతిపూర్ గ్రామాలలో తూకం జరిగిన ధాన్యం సంచులు నిలువ ఉండడంతో విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అకాల వర్షాలతో, వాహనాల ఇబ్బంది కాని తూకం సమస్య ఏర్పడడంతో వెంటనే కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడి వాహనాల సమస్యని పరిష్కరించి అకాల వర్షం వెను వెంటనే ధాన్యం తూకం వేసి లోడ్ చేయాలని సెంటర్ సిబ్బందికి సూచించారు. గత సంవత్సరం ఈ సమయానికి 3,50,000 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ కాగా ఈ సంవత్సరం 4,00000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగింది అని తెలిపారు. తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పైన జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఇప్పటికి రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది గతంలో కన్న మెరుగు ఉంది అని అన్నారు వడ్ల పట్టడం కటింగ్ లాంటి కోతలు లేవు అని అన్నారు గతంలో 5 కిలోల వరకు కోతలు పెట్టారు అని అన్నారు.రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తడిచిన ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది ఇప్పటికే సంబంధిత జిల్లా కలెక్టరేట్ కి అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది అని తెలిపారు. ఎక్కడ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరించపడేలా చూస్తానని తెలిపారు.

## రైతులు అధిక దిగుబడి కోసం మేలైన పద్ధతులు పాటించాలి

**సూర్య,రాయికల్**



మండలం లోని రామాజీపేట గ్రామం లో ప్రభుత్వం చేపట్టి న రైతు ముంగి ట్లో శాస్త్రవేత్తలు అన్నదా తల అవగాహన కార్యక్రమం మే 5 నుండి జూన్ 13 వరకు జరగనుం డగా అందులో భాగంగా శుక్రవారం రామాజీపేట గ్రామపంచా యతీ ఆవరణలో ఏఈఓ పద్మావతి ఆధ్వర్యంలో పొలాస శాస్త్రవేత్త లతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు చేస్తూ తక్కువ మోతాదులో యూరియా వాడడం, విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వాడడం వల్ల నేలలో సారవంతం తగ్గుతుందని, రైతులు సేంద్రియ వ్యవసాయం జీవన ఎరువుల వినియోగ ము తో నేలను సంరక్షించవచ్చని తెలిపారు. భూసార పరీక్షలు చేయించు కుని,దానికి సరిపడా మోతాదులో ఎరువులు వాడడం వల్ల భూమి క్షారత్వం కోల్పోకుండా ఉండి అధిక దిగుబడులు వస్తాయన్నారు.పంట మార్పిడి చేయడం వల్ల చీడపీడల నివారణ నుండి పంటలను కాపాడుకోవచ్చని,నీటి వినియోగం గూర్చి కూడా రైతులకు వివరించారు.రైతులు యొక్క సందేహా లకు సమాధానాలు ఇస్తూ అన్నదాతలకు శాస్త్రవేత్తలు డాక్టర్ సైదా నాయక్, అసోసియేట్ డీన్ డాక్టర్ శేష, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సతీష్,పొలాస అగ్రికల్చర్ కాలేజ్ జగిత్యాల శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఏ ఈ ఓ పద్మావతి మాట్లాడుతూ గ్రామంలో రైతులకు పంటలపై అవగాహ న పెంచుకొని ఏదైనా సమస్య ఉన్నచో ఏ సమయంలో ఏ పంటలు వేసుకో వాలనే రైతులు వాటి వివరాల కోసం తమను సంప్రదించాలని,ఎల్లప్పుడూ సలహాలు ఇస్తూ సంబంధిత అధికారుల వివరాలు తెలియ జేస్తనని తెలిపారు.

## అలయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకారం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 క్యాబినెట్ ప్రమాణస్వీకారం కోరుట్లలోని నమః బాక్వెట్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై రాజుకుమార్ సక్సేనా , అలయన్స్ క్లబ్ ఫౌండర్ ,ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై తిరుపతిరాజు ,1st ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై బాల గంగాధర్ శాస్త్రి, ప్రెసిడెంట్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై కటకం రాజేంద్రప్రసాద్, సౌత్ మల్టిపుల్ జాయింట్ ట్రెజరర్ అలై కటకం సురేందర్ నూతనంగా ఎన్నికైన అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 గవర్నర్ అలై బండ్ల గజానందం ను,వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్1అలై కటకం రాజశేఖర్ ను,వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 అలై అవధూత రజనీకాంత్ ని, క్యాబినెట్ సెక్రెటరీ అలై కొక్కుల శంకర్ ను, ట్రెజరర్ అలై కటకం సురేఖని,పి ఆర్ ఓ అలై బండ్ల మురళి ని అభినందించారు. ఈ సమావేశంలో వివిధ క్లబ్ ల పిఎస్టీలు, లైఫ్ మెంబర్స్, అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు .

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి కూరగాయలకు మార్కెట్ వద్ద గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి తడిసిపోయి అచేతన స్థితిలో పడి ఉన్న గుర్తు తెలియని మగ వ్యక్తిని గుర్తించిన స్థానికుల సమాచారం మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయసు సుమారుగా 40 సంవత్సరాలు ఉంటుంది, నలుపు రంగు వెంట్రుకలు, గడ్డం కలిగి, తెల్లని గీతాలు గల బ్లూ కలర్ రౌండ్ టి షర్ట్, బ్లాక్ కలర్ పాయింట్, ఎడమ చెవికి పోగు ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచారు. మృతుడి వివరాలు తెలిస్తే పెద్దపల్లి పోలీసులను, 8712656506, 8712656507 నంబర్లలో సమాచారం ఇవ్వాలని పోలీస్ లు పేర్కొన్నారు.

# నారాయణపూర్ ఎన్ కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల ఆపరేషన్ కగార్ లో భాగంగా నారాయణపూర్ జిల్లా ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్లను సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించా లని శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రజాసంఘాల మానవ హక్కుల సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమాయక ఆదివాసులను, మావోయిస్టులను ఎన్ కౌంటర్ రూపంలో కాల్చి వేస్తున్నారని అన్నారు. అవి అమాయక ప్రజలపై సామూహిక అత్యాకాండని అన్నారు. ఒకవైపు మావోయిస్ట



పార్టీ తను కాల్పులను విరమిస్తూ శాంతి చర్చలకు సిద్ధమని అనేక పర్యాయాలు లేఖలు, వీడియోల ద్వారా విజ్ఞప్తి చేసిన కానీ కేంద్ర ప్రభుత్వం ఆ విజ్ఞప్తిని మేధావుల శాంతి చేర్చిన కమిటీ ప్రతిపాదనలను విస్మరిస్తూ నేటికి కగార్ పేరుతో హత్యాకాండ కొనసాగిస్తున్నదని అన్నారు. కేశవరావు ఎన్ కౌంటర్ ఏకపక్షంగా జరిగిందని, పట్టుకొని వచ్చి కాల్చి చంపారన్న అనుమానం కలుగుతుందని, వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, డిటిఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తునికి సమ్మయ్య, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, బిసి నాయకులు సందెల వెంకన్న, వేల్పుల ప్రభాకర్, కొల్లూరి బుచ్చయ్య, సంజీవ్, ఎనగందుల కిష్టయ్య, కుమారస్వామి, గొల్లూరి ప్రవీణ్ కుమార్, ఎండి. మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సామర్థ్యాల సాధన కోసం వృత్యంతర శిక్షణలు అత్యంతావశ్యకం

**- జిల్లా విద్యాధికారి సిహెచ్ వివిఎస్ జనార్ధన్ రావు**

**సూర్య కరీంనగర్**

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ కొత్తపల్లిలో స్కూల్ అసిస్టెంట్ లకు జరుగుతున్న శిక్షణ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి గారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వృత్యంతర శిక్షణను ప్రతి ఉపాధ్యాయుడు పొందాల్సిన అవసరం ఉందని, అప్పుడే నైపుణ్యాలను మెరుగుదల పరుచుకొని అభ్యసన ఫలితాలను సామర్థ్యాలకనుగుణంగా అభ్యసన ఫలితాలను పొందే అవకాశం ఉంటుందని ఈ శిక్షణను ఉపాధ్యాయులందరూ సద్వినియోగపరచుకోవాలని సూచించారు. అంతేకాకుండా వృత్తినిబద్ధత,అంకితభావంతో పనిచేసినట్టయితే సమాజం ఉపాధ్యాయ లోకాన్ని ఎల్లకాలం గుర్తించుకుంటుందని, అంకితభావంతో ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. తరగతిలో కనీసం ఒక సబ్జెక్టులోనైనా ఒక విద్యార్థి ఒక మంచి నైపుణ్యత కలిగిన విద్యార్థిగా తీర్చిదిద్దినట్లయితే అది ఉపాధ్యాయుడి విజయంగా చెప్పుకోవచ్చని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనను బయటకు తీసే విధంగా ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉంటుందని వారు తెలిపారు. ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్లు 861 మంది పాల్గొం టున్నారు. తదనంతరం డి.ఇ.వో. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులకు భోజనం వడ్డన చేస్తూ అందర్నీ ఆనందింపచే శారు. వారి భోజన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో కోఆర్డినేటర్లు కె.అశోక్ రెడ్డి, ఇ.ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి , గాజుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సూర్య -కోరుట్ల**

కొరుట్లలో బక్రీద్ పర్వదినం సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈద్గాహ్ మైదానంలో అవసరమైన మౌలి క సదుపాయాల కల్పన కోసం మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కు మజ్లిస్ అధ్యక్షుడు ఎం.ఎ. రఫీ, పార్టీ



సభ్యులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈద్ రోజున వేలాది మంది ముస్లింలు ప్రార్ధన కోసం హాజరయ్యే నేపథ్యంలో, ప్రాంగణంలో శుభ్రత, మంచినీరు, విద్యుత్, భద్రత వంటి సదుపాయాలను ముందస్తుగా కల్పించాలని కోరారు. గత సంవత్సరాల్లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ ఈ విషయాన్ని గంభీరంగా తీసుకుని తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్దుల్ వాజిద్, సీనియర్ లీడర్ రౌఫ్ రహీం, సమీర్ ,సురేష్ ,ముజాహిద్, కలీం ,మున్నా భాయ్ ,ఫయాజ్ మెహబూబ్ ,లియాఖత్ నహిద్ పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఆదిశ్రీనివాస్ జువ్వడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల మండలం చిన్న మెట్టుపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది



శ్రీనివాస్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లి నరసయ్య నాగులపల్లి రాజేందర్ లింగంపల్లి తిరుపతి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణకోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఎన్నారై సెల్ సభ్యుడు నరేష్ చిన్న మెట్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## " హిందూ ఏక్త యాత్ర" ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**- బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్**

హనుమాన్ జయంతి రోజున కేంద్ర మంత్రివ ర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన " హిందూ ఏక్తాయాత్ర " ను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదా లు తెలియజేస్తున్నట్లు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ తెలిపారు. కరీంన గర్లో 12



సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి కి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ఎంతో వైభవంగా జరిగిందని , వర్షాన్ని లెక్కచేయకుండా అశేష సంఖ్యలో తరలివచ్చిన హిందూ బంధువుల రాకతో ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు.,రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా ఈ యాత్రలో పాల్గొన్నారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. యాత్ర విజయవంతం కోసం కృషిచేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు అందరికీ యాత్రకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## గొర్రెల కాపారుల సంఘం అధ్యక్షులుగా ఓదెలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి ప్రాథమిక గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడిగా కేశబోయిన ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా కేశబోయిన అశోక్, ఉపాధ్యక్షుడుగా కేశబోయిన లింగయ్యలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అశోక్ తెలిపారు. కార్యవర్గ సభ్యులు నాలి రమేష్, మేడుదుల రాజు, కేశబోయిన కేతమ్మ, గుంపుల రాజమ్మ లు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత

**- నిరంతరం అధికారులకు, సిబ్బందికి వైర్లెస్ సెట్ ద్వారా సూచనలు**

**- ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ**

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు హనుమాన్ పెద్ద జయంతిని పుర స్కరి ంచు కొని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవ స్థానంలో భక్తుల



రద్దీ పెరిగిన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్బగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు, ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ, రాత్రి వేళల్లో కూడా పటిష్టమైన బందోబస్తు ఉండేలా, అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అంతేకాక, భక్తులతో స్వయంగా మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో ప్రజల భద్రతే ముఖ్యమని, అన్ని విభాగాల సమన్వయంతో హనుమాన్ పెద్ద జయంతిని శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆల్ ఇండియా రెడ్డి సంఘంనగర అధ్యక్షులుగా అనిల్ రెడ్డి

**సూర్య రామడుగు**

ఆల్ ఇండియా రెడ్డి సంఘం కరీంనగర్ నగర అధ్యక్షులుగా మారెల్లి అనిల్ రెడ్డినినియమిస్తూ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బీరెడ్డి కరుణాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బైరి గంగిరెడ్డి నియామకఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు ఈ పదవి కట్టబెట్టినందుకు రెడ్డి కార్పొరేషన్



ఏర్పాటు కొరకు రెడ్డిల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.. నాకు ఈ పదవి ఇచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు కరీంనగర్లో తానాకాన్ 2025 సదస్సు

**సూర్య కరీంనగర్ టౌన్**

తానాకాన్ 2025 డాక్టర్ల సదస్సు మే 24, 25 వ తేదీలలో స్థానిక ప్రతిమ హోటల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో సమకాలీన అంశాలపై నిష్ణాతులైన వైద్య నిపుణులచే అవగాహన సదస్సులు నిర్వహించబడతాయని అలాగే చిన్నా మద్య స్థాయి హాస్పిటల్ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ మరియు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని అలాగే ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుండి సుమారు 800 మంది డాక్టర్లు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, వారంతా ఈ కార్యక్రమానికి హాజరై సమకాలీన వైద్య విద్యా అవగాహనలో పాల్గొంటారని కార్యక్రమ నిర్వాహకులు తెలియజేశారు.

## కరాటే విద్యార్థులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



గ్లోబల్ షాటోకాన్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన బెల్ట్ మెరిట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ... కరాటేతో పిల్లలకు శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. పిల్లలకు మంచి విద్యను అందిస్తున్న కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అభినందనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో టాప్ర జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఎస్కే జలీల్, మాజీ సర్పంచ్ కొండా గణేష్, అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటి మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్, ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, రాజ్ కుమార్, టి.గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్

## - కరీంనగర్లో హిందువుల బలం స్పష్టంగా కనిపించింది - మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు


**సూర్య కరీంనగర్**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆద్వర్యంలో హనుమాన్ జయంతి రోజున కరీంనగర్లో జరిగిన హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అశేష సంఖ్యలో హిందూ బంధువులు అందరూ తరలివచ్చారని, కరీంనగర్లో హిందువుల బలమేంటనేది స్పష్టంగా కనిపించిందని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్రకు వర్షాన్ని లెక్క చేయకుండా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారన్నారు. భారతదేశ సైనికులు ఎలాగైతే దేశాన్ని కాపాడుతారో అదే విధంగా పెద్ద ఎత్తున హిందువులు వచ్చి ఏక్తా యాత్రను విజయవంతం చేశారని తెలిపారు. హిందూ ఏక్తా యాత్ర భవిష్యత్తులో హిందువుల బలాన్ని మరింత ముందుకు తీస్కెల్లేలా కొండంత అండను చేకూర్చిందన్నారు. స్వచ్ఛందంగా ఏక్తా ర్యాలీకి తరలి వచ్చిన యువతి యువకులు, మహిళలు, పెద్దలకు, హిందూ బందువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. శత్రు దేశం స్థవరాలను కుప్ప కూల్చి...యుద్ధంలో విజయకేతనం ఎగరవేసిన చరిత్ర మన భారత సైన్యందనీ, ఇంత గొప్ప సైని శక్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కువ అంచనా వేయడం అనేది చాలా దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. ఇలాంటి దిగజారుడు తనాన్ని కాంగ్రెస్ పార్టీ మానుకోవాలన్నారు. కల్వకుంట్ల కవిత వాళ్ల తండ్రికి లెటర్ రాస్తే.. కరీంనగర్లో ఒక మంత్రి బీజేపి, బీఆర్ ఎస్పై వ్యాక్యలు చేస్తున్న మంత్రికి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న విషయానికి బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా..బీఆర్ఎస్ నాయకులు ఆ లేక పట్ల స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత వారికే ఉందన్నారు. గతంలో పొత్తులు పెట్టుకున్న చరిత్ర బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలదేన్నారు. భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని...పోటి చేసే పరిస్థితి ఉంది తప్పా...బీజేపీతో ఎట్టి పరిస్థితుల్లో లేదన్నారు. మంత్రి తెలిసి తెలియక మాట్లాడుతున్నారా.. గత విషయాలను మరిచి మాట్లాడుతున్నారా ఆయనే సమాదానం చెప్పాలన్నారు. లోపాయికార ఒప్పదం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో మద్దతు పలికిన చరిత్ర వాళ్లకే ఉందన్నారు. రాబోయే రోజుల్లో బీజేపి పార్టీ ఆధిపత్యాన్ని ఎవ్వరూ కూడ అడ్డుకునే పరిస్థితి లేదని, బీఆర్ఎస్ పార్టీకి పత్యామ్నాయంగా ప్రజలు బీజేపి పార్టీ వైపు చూస్తున్నారనే కవిత చెప్పిన మాట సజీవ సాక్ష్యమన్నారు. మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ మాజీ కార్పోరేట్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఉద్యోగం పొందేలా ప్రత్యేక చర్యలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




చదువుకున్న దివ్యాంగులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. చదువుకున్న దివ్యాఅంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లలేక అందివచ్చిన అవకాశాలు కోల్పోతున్నారు. గుర్తించిన ప్రభుత్వం యూత్ ఫర్ జాబ్స్ అనే సంస్థ తో కలిసి ప్రత్యేక జాబ్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మంత్రి సీతక్క చేతుల మీదుగా కొన్ని నెలల కిందే దీనిని ప్రారంభించినా, తెలియక, అవగాహన లేక చాలా మంది ఉపయోగించుకోలేకపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాఅంగులు వారి చదువు,అర్హత ను బట్టి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందే వీలుంది.

**- ఇలా నమోదు చేసుకోవచ్చు**

దివ్యాంగులు వారి సెల్ ఫోన్ లేదా కంప్యూటర్ లోని గూగుల్లో www.pwdjobportal.telangana.govt.in అని టైప్ చేసి వెబ్ సైట్ ప్రారంభించాలి. పదో తరగతి ధ్రువ పత్రం ఆధారంగా పేరు,సెల్ ఫోన్ నెంబర్,ఈమెయిల్ ఐడి,దివ్యాఅంగ సదరం ధ్రువ పత్రము,ఏ విభాగం,శాతం తదితర వివరాలు నమోదు చేసి రిజిస్టర్ చేసు కోవాలి. అర్హతలను బట్టి ఆ పోర్టల్ లో నమోదు చేసుకున్న 300 కంపెనీలు విద్యార్హతలు,సామర్థ్యంలు పరిగణనలోకి తీసుకొని సరిపడే ఉద్యోగం అందించనున్నారు. దీనితో దివ్యాఅంగులు ఇంటి వద్దే ఉండి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందవచ్చని దివ్యాఅంగుల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం సందర్శించి ప్రోగ్రామ్ ఆఫీసర్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి కంచర్ల గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో వీర్నపల్లి మండలంలోని కంచర్ల గ్రామంలో పంచాయతీలో జరపీడుతుల ఉచిత వైద్య శిబిరంను జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత ఆకస్మికంగా సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందులో భాగంగా ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి సారియా అంజు ఉచిత వైద్య శిబిరం అను మానిత జరపీడుతుల కొరకు గడిచిన ఆరు రోజులుగా జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. ఈ వైద్య శిబిరంలో 10 మందికి పరీక్షలు నిర్వహించి 3 మందికి రక్త నమూనాలు సేకరించడం ఆర్ డి టి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశామన్నారు. గ్రామంలో ఇంటింటి లోపల ఐఆర్ఎస్ స్ప్రే చేయించడం, ఇంటి ఆవరణలో తొట్టిలో టైర్లలో కూలర్లలో నీటి నిల్వలు లేకుండా ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే పాటించి దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించినామని, ప్రస్తుతం కంచర్ల గ్రామంలో జ్వరాలు తగ్గుముఖం పట్టినాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరంలో ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సారియా అంజు, లింగం, మోహన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి అవగాహన...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి అవగాహనపై ఏసీఫ్ క్యాంప్ మండల వైద్యాధికారి సారియా అంజు ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అవగాహన ఏసీ ఎఫ్ క్యాంప్ను గర్జనపల్లి ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు. టీబీ సూపర్వైజర్ మహిపాల్ మాట్లాడుతూ..షుగర్, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం .వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, ఈ క్యాంపులలో 50 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 16 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్కి పంపించమన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయినా వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సారియా అంజు, టి.బి సూపర్వైజర్ ఎస్ టి ఎస్ మహిపాల్, ఏన్ఎంలు మంజుల, ఇందిర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు

**సూర్య వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డి పల్లె గ్రామంలో నల్లగొని రాజుగౌడ్ – శిరిషల వివాహానికి శుక్రవారం మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## వధువుకు పుస్తే మట్టెలు అందజేసిన మాజీ సర్పంచు

**సూర్య-కథలాపూర్**



మండలంలోని బొమ్మెన గ్రామంలో శుక్రవారం వధువుకు మాజీ సర్పంచు పిడుగు లావణ్య – తిరుపతి రెడ్డి పూస్తే, మట్టెలు అందజేశా రు. అదే గ్రామానికి చెందిన కట్కూరి శ్రీనివాస్–జమున కూతురు గౌతమి పెళ్లికి ఆడపడుచు కట్నంగా పూస్తే మట్టెలు అందించినట్లు సర్పంచు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**సూర్య సారంగపూర్**



అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండలం లోని కోనాపూర్ గ్రామంలో తడిసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. హమాలీల కొరత కారణంగా కొనుగోలులో కొంత జాప్యం జరిగిందన్నారు. దీంతోపాటు నైరుతి రుతు పవనాలు ముందుగా రావడం వలన రైతులకు అపార నష్టం జరిగిందని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తల తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వహీదుద్దీన్, సింగిల్ విండో అధ్యక్షుడు గుర్నాథ మల్లారెడ్డి, నాయకుడు కోల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకారం

**సూర్య-కోరుట్ల**




కోరుట్ల పట్టణంలోనిఅసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 క్యాబినెట్ ప్రమాణస్వీకారం నమః బాక్వెట్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై రాజుకుమార్ సక్సేనా, అలయన్స్ క్లబ్ ఫౌండర్, ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై తిరుపతిరాజు,1st ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై బాల గంగాధర్ శాస్త్రి, ప్రెసిడెంట్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై కటకం రాజేంద్రప్రసాద్, సౌత్ మల్టిపుల్ జాయింట్ ట్రెజరర్ అలై కటకం సురేందర్ నూతనంగా ఎన్నికైన అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 గవర్నర్ అలై బండ్ల గజానందంను, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్1 అలై కటకం రాజశేఖర్ను, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 అలై అవదూత రజనీకాంత్,క్యాబినెట్ సెక్రటరీ అలై కొక్కుల శంకర్ను, ట్రెజరర్ అలై కటకం సురేఖ పి.ఆర్.ఓ అలై బండ్ల మురళిని అభినందించారు. ఈ సమావేశంలో వివిధ క్లబ్ల పిఎస్టీలు, లైఫ్ మెంబర్స్, అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గంగమ్మ బోనాల ఉత్సవాలకు హాజరైన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గంగమ్మ ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి సభ్యులు జీవన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజి రెడ్డి,నాయకులు మహేందర్ గౌడ్,మహిపాల్ రెడ్డి, రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల సాగర్, హనుమన్లు, రాజిరెడ్డి,మహేష్,సంతోష్,నర్సయ్య, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జగదాంబ దేవి, సేవలాల్ విగ్రహ ప్రతిష్ఠా వేడుకులు

## - హాజరైన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలో జగదాంబ దేవి, సేవలాల్ నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగానిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా నూతన ఆలయంలో గ్రామస్తులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ జగదాంబ దేవి, సేవలాల్ ఎల్లప్పుడు ప్రజలపై, గిరిజన బిడ్డలపై ఉండాలని ఆకాంక్షించారు. మానాల గ్రామం ఉద్యమ కాలం



నుండి నాతో వెంట నడిచిందన్నారు. కేసీఆర్ సహకారంతో మానాల గ్రామ అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఇక ముందు కుడా ఏ అవసరం ఉన్న పని చేయడానిక శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కపగంతు గంగాప్రసాద్ దీక్షితులు ఆధ్వర్యంలో పౌరాదేవి పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్, దీక్షా గురు ప్రేమ్సంగ్ మహారాజ్ గారితో జగదాంబ దేవి, సేవలాల్ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠా చేయడం జరిగిందని, భక్తుల కోసం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశామని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్రెడ్డి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగంస్వరూపరాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ సర్పంచ్లు దేగావత్ సరిత, మంగిలాల్, గుగులోత్ మోహన్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, కంటె రెడ్డి, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, రాందాస్, గజన్లాల్, భూమా నాయక్, నరేష్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామలు, మాలాదారులు పాల్గొన్నారు.




## త్రివిధ దళాలకు మద్దతుగా తీరంగా ర్యాలీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కాశ్మీర్లోని పెహెల్గం లో ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతికారంగా త్రివిధ దళాలు పాకిస్తాన్ పై చేసిన దాడులకు మద్దతుగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారీగా తిరంగ ర్యాలీ నిర్వహించారు.సిటిజన్ ఫర్ నేషన్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో జరిగిన తిరంగార్యాలీకి జనాలు భారీగా తరలివచ్చారు. పట్టణానికి చెందిన వ్యాపారులు, ఉద్యోగులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, న్యాయవాదులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి భారత్ మాతా కీ జై, జైజవాన్ జై కిసాన్, తదితర నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య, నాయకులు కర్రె సంజీవ రెడ్డి, కందుల సధ్యారాణి, ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్స సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జంగ చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్ బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, కన్నం అంజయ్య, గనవేని రాజేందర్, ఎండి ఫహీం, బర్ల రమేష్ బాబు, మంథెన క్రిష్ణ, పుట్ట రవి, మౌటం నర్సింగం, మెలుగూరి రాజవీరు, తుడి రవీందర్, గౌరిషెట్టి సత్యనారాయ న, కంకణాల జ్యోతిబసు, చాతరాజు రమేష్, మిట్టపల్లి వెంకటేషం, పిట్ట వినయ్, మేరుగు రవీందర్, ముస్త్యాల సంతోష్, కోల హిమగిరి, చాతరాజు నరేష్, పంపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ

### - ఉద్యోగ కల్పన

**సూర్య మంథని**

తెలంగాణ ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, తెలంగాణ వారి ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ నిరుద్యోగ యువత కొరకు ఉద్యోగ అవకాశాలు సంసిద్ధత అనే అంశంపై స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఎం ఎన్. సి కంపెనీలచే శిక్షణ అందించి వారివద్ద ఉద్యోగాలు అందించనున్నారు. శిక్షణలో భాగంగా ఇంగ్లీష్ కమ్యూనికేషన్




స్కిల్స్, లాజిస్టిక్స్ మరియు బ్యాంకింగ్ రంగమునకు సంబంధించిన సాంకేతిక శిక్షణ, సాఫ్ట్ స్కిల్స్ మరియు జాబ్ ఇంటర్వ్యూ సంసిద్ధత వంటి అంశాలపై నాణ్యమైన శిక్షణ అందించి మంథని పట్టణ యువతను ఉద్యోగులుగా చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి, 25 సంవత్సరాల లోపు ఉన్న యువతీ యువకులు ఈ శిక్షణ కార్యక్రమంలో నమోదు చేసుకోవడానికి అర్హులని,ఇతర వివరాల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథనిలో సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**


ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి పట్టణ పరిధిలోని లింగాపూర్ విలీన గ్రామంలోని నిరుపేద కుటుంబ యజమానురాలు కుంట్ల వినోద కు ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయగా శుక్రవారం కలెక్టర్ భూమి పూజ చేసి ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరైన ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రభుత్వం నుండి లబ్ది పొందాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు 708 ఇండ్లు మంజూరు కాగా, 74 ఇండ్లకు మార్క్ అవుట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెండు దశల్లో 11,153 ఇండ్లు మంజూరయ్యాయని



తెలిపారు. ఇందులో కామారెడ్డి నియోజక వర్గంలో 3206 ఇండ్లు, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 3496, జుక్కల్ నియోజక వర్గంలో 3019, బాన్సువాడ నియోజక వర్గంలో 1432 ఇండ్లు మంజూరు చేయడం జరిగాయని తెలిపారు. ఇందులో 2250 ఇండ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రాగా ముగ్గుపోయడం జరిగి, నిర్మాణాలు పలు దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందులో 127 ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు ఇండ్లు నిర్మించుకోగా అందులో ఇప్పటి వరకు 75 మంది లబ్దిదారులకు ప్రభుత్వం లక్ష రూపాయల చొప్పున మొదటి విడతలో మంజూరు చేయడం జరిగిందని, ముగ్గురు లెంటిల్ లెవెల్ వరకు నిర్మించుకోగా మరో లక్ష చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం ప్రతీ సోమవారం ఇండ్ల నిర్మాణాలకు అనుగుణంగా ఆయా స్టేజీల నిర్మాణాల మేరకు విడతల వారీగా నిధులు చెల్లించడం జరుగుచున్నదని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని నిరుపేద వర్గాల ప్రజలు ఇండ్ల నిర్మాణానికి ముందుకు రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, లబ్ధిదారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో నేటి యువతను ఆహ్లాదపరుస్తున్న ఈ....దృశ్యం ఎక్కడ

**కొడిమ్యాల సూర్య**



విషయంలోకి వెళితే కొడిమ్యాల నుండి పూడూర్ వెళ్లే విశాలమైన రోడ్డు కు ఇరువైపులా ఉన్న చెట్లు పచ్చగా ఇగురించి ఆరెంజ్ కలర్ పూల తో చూపారులను ఎంతో ఆహ్లాదపరుస్తున్న దృశ్యం. కార్లలో అలాగే మోటార్ సైకిల్ పై వెళ్లే నేటియువత కొద్ది సమయం ఆగి మరి సెల్ఫీలు ఫోటోలు ఇన్ స్టాగ్రామ్ రీల్స్ తీసుకుంటూ ప్రకృతిని ఆనందిస్తున్నారు. వేములవాడ నుండి కొండగట్టు వెళ్లే వాహనదారులు సైతం ఈ చెట్ల దగ్గర కొంత సమయం విశ్రాంతి తీసుని ప్రకృతిని ఆనందిస్తున్నారు.

**- లింగంపల్లి డేవిడ్ సన్... కొడిమ్యాల**



కొడిమ్యాల నుండి పూడూర్ వెళ్లే దారికి ఇరువైపులా పచ్చని చెట్లు హహనదారులకు ఇటు ప్రకృతికి ఎంతో మేలు చేస్తుందని మేము రోజు ఉదయం వ్యాయామం చేయడం కోసం చెప్యాల ఎక్స్ రోడ్ వరకు ఇంత చక్కని వాతావరణం లో ఎంతో ఉత్సాహంగ పాల్గొనడం జరుగుతుంది అని తెలిపారు

**లింగాల అజయ్... కొడిమ్యాల**



చెట్లను పెంచడం వల్ల వాతావరణనికి ప్రజలకు ఎంతో మంచిదని రోడ్డుకు ఇరువైపులా ఉండడం వల్ల టువిలర్ పై ప్రయాణం ఎండ కాలంలో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది అని తెలిపారు

## ఘనంగా పెద్దమ్మకు బోనాలు

### - హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమ్మ జాతరలో భాగంగా శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించి పెద్దమ్మకు నైవేద్యం సమర్పించారు. గ్రామంలో సంఘం సభ్యులు ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టకొని డప్పు చప్పుల్లతో సంఘ సభ్యులు, యువకులు ఆలయానికి బయలుదేరారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. పెద్దపులి వేషధారణలో డప్పు చప్పుల్లతో గ్రామంలో 3 రోజుల పాటు ఇంటింటికి వెళ్లి అరె నిర్వహించారు. పెద్దమ్మ జాతర సందర్భంగా నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సంమృద్ధిగా కురిసి పడి, పశు సంపదతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకోవడం జరిగిందన్నారు. ముదిరాజ్ సభ్యులు, మహిళలు పెద్దమ్మకు నైవేద్యం, ఒడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గండి నారాయణ, కొమిర శంకర్, పాల నర్సయ్య, పోగుల నర్సయ్య, మోహన్, దేవయ్య, సంఘం సభ్యులు, యువకులు, మహిళలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ శుక్రవారం కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు మహిళా పోలీస్ స్టేషన్ లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించారు. వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగ తిన వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు. బాధితులకు భూమిక ద్వారా అందించే కౌన్సిలింగ్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న లోక్ అదాలత్ లో రాజీపదేందుకు వీలున్న కేసులను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణి స్త్రీలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- సంక్లిష్టమైన పరిస్థితుల్లో వైద్యం అందించేందుకు అనుభవజ్ఞులైన వైద్యులు**

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య-గోదావరిఖని**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక వైద్య కళాశాలను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. సాధారణ ప్రసవాల వైపు గర్భిణీ మహిళలను ప్రోత్సహించాలని, వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని చెప్పారు. మొదటి కాన్పులో సిజేరియన్ ఆపరేషన్లు వీలైనంత వరకు తగ్గించాలని, అప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలుగుతుందని కలెక్టర్ చెప్పారు. గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా వంద శాతం పూర్తి చేయాలని, గర్భిణీ స్త్రీలకు టీకాలు పూర్తి స్థాయిలో వేయాలని, కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణి మహిళలను ఆశా వర్కర్ల ద్వారా వారి ఆరోగ్యపరమైన యోగక్షేమాలు తెలుసుకోవాలని తెలిపారు. ప్రసవం సమయంలో నొప్పులు రాగానే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని సూచించారు. ఇక్కడి వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని, సంక్లిష్టమైన కేసులకు సైతం ఇక్కడ చికిత్స అందించే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అంతర్గాం, పుట్నూరు, గోదావరిఖని, రామగుండం పరిసర ప్రాంతాల్లో ఆశా వర్కర్ల ద్వారా జనరల్ ఆసుపత్రిలో ఉన్న వసతులను వివరిస్తూ ఇక్కడ అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని, ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లోకి వెళ్లి ప్రజలు డబ్బులు వృధా చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో టిఫా స్కానింగ్ యంత్రం కూడా అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రతి నెల రామగుండం ప్రాంతంలో ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ప్రచారం కల్పించాలని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించి నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేయాలని, శారదానగర్ లోని నర్సింగ్ కళాశాలను సందర్శించి, తరగతి గదులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఇంకా ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, హెచ్.ఓ.డిలు డాక్టర్ అరుణ, డాక్టర్ శ్రీదేవి, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు తదితరులతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అధికారుల సమస్యలు పరిష్కరించని యెడల ఆందోళన చేపడుతాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2, ఆర్జీ-3 అధికారుల సంఘం ప్రతినిధులు సమావేశమై అధికారుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించని యెడల ఆందోళన చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఈసి జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, బిఈసి వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. అధికారుల వేతనాలలో భాగమైన 2022-23 పి.ఆర్పి చెల్లింపు,కోల్ ఇండియాలో 2023-24 పి.ఆర్ పి చెల్లింపుకు సంబంధించి ఉత్తర్వులు కూడా వెలువరించడం, ఉచిత విద్యుత్తు, ఐఐటి/ఐఐఎం ఫిజు రీయింబర్స్‌మెంట్ మరియు ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్య జాప్యంపై తీవ్ర అసంతృప్తి మరియు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ అంశంపై ఎమ్మెల్యే గడ్డం వివేక్ కూడా అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది. కావున సమస్యలు పరిష్కారం కాని యెడల త్వరలో నల్ల బ్యాడ్జీలు ధరించడం, రిలే నిరాహార దీక్షలు చేయడం వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టి అసంతృప్తి వ్యక్తం చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశం రామగుండం-2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆర్జీ-2, ఆర్జీ-3 ఏరియా అధికార సంఘం నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులకు కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ప్రసాదం అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలంలోని అన్ని గ్రామాల ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలు కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దర్శనం కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏర్పాటు చేసిన బస్సుల్లో వెళ్తున్న భక్తులకు కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ప్రసాదం సరస్వతి పుష్కర పవిత్రమైన త్రివేణి సంగమ నీటిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వచ్చిన భక్తులకు నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మంథని అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రానున్న 3 నుంచి 4 రోజులపాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో మే 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ధాన్యం కొనుగోలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైతులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, విక్రయించని ధాన్యం భద్రపర్చుకోవాలని, వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉండాలని, వర్షాలు కురిసే నేపథ్యంలో ధాన్యం తడువకుండా టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.

## ఆర్జీ-2 ఏరియాను సందర్శించిన కార్పొరేట్ (ఐ & పిఎం) జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జీఎం ( ఐ అండ్ పిఎం) కార్పొరేట్ సుంకరి మధుసూదన్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్యతో సమావేశమై ఆర్జీ-2 ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత పైన, కార్పొరేట్‌లో ఉన్న ఫైల్స్‌కు సంబంధించిన విషయాలు పైన చర్చించారు. జనరల్ మేనేజర్ (ఐ & పిఎం)గా పదవి బాధ్యతలు స్వీకరించి మొదటిసారి ఏరియాకి వచ్చిన సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, అధికారులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ జనార్ధన్, పర్చేస్ ఎస్ఈ పండరీనాథ్, సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత, డివైపిఎం వంశీధర్, ఐటీ ప్రోగ్రామర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

**సూర్య ఇబ్రహీంపట్నం**




ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కడకుంట్ల అభయ రాజ్ సందర్శించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ FLN ముఖ్య ఉద్దేశ్యమైన కనీస అభ్యసన సామర్థ్యాలను సాధిస్తూ తరగతి వారి సామర్థ్యాలను సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. అందుకు కృత్యాధార బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పాలని అప్పుడే వాళ్ళు ఆనందంగా నేర్చుకోవడానికి సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. తర్వాత కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి ఒక్క అంశాన్ని తరగతి గదిలో అమలు చేసేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**సూర్య, హుజురాబాద్**



పేదలకు, అభాగ్యులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు.శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు 30,44,000 రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనుగుణంగా ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు బడుగు, బలహీన వర్గాలకు పక్షపాతిగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డీసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని, మాత శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి విధులకు హాజరు కాని డాక్టర్లుకు మెమోలు జారీ చేశారు. అదే విధంగా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా మర్యాదగా ప్రవర్తించి వారి యొక్క సమస్యను తెలుసుకుని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. త్వరలోనే బయోమెట్రిక్ అటెండెన్సు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణీలకు తక్షణమే వైద్య సేవలు అందించాలని,ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అంబులెన్సు 102 వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

## ఆపదలో ఆదుకున్న పెద్ద కొడుకు

**- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**

మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శోభ నిన్న కరెంట్ షాక్‌తో మృతిచేందగా, నిన్న ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చి నేడు 50,000 వేయిల చెక్కును బాధిత కుటుంబానికి అందించిన చొప్ప దండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.